# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 5, మార్చి 2025 | 16 పేజీలు


## ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

2 లో..



### నేటి నుంచి ఇంటర్ పరీక్షలు..

# సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**హన్మకొండ బ్యూరో. మార్చి 4.(ప్రభాత వార్త) :** తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఇవాళ్టి నుండి మార్చి 25 వరకు రాష్ట్రవ్యాప్తం గా నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. మొత్తం 9,96,971 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానుండగా, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌కు 4,88,448 మంది, సెకండ్ ఇయర్‌కు 5,08,523 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అత్యధికంగా హైదరాబాద్ పరిధిలో 242 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అయితే మాకేంటీ..!?


కథనాలు వస్తే స్పందిస్తామా..!

ఇలాంటివి బోలేడు చూశాము...

మాకు ఎలక్ట్రానిక్ ఉంది
మా ఎనుక..!

రాసుకుంటే రాసుకొని
పూసుకొమ్మను..

వెగలాయింపు ధోరణీలో
దళారీ దందదారులు..




# అయితే మాకేంటీ?

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమంగా రేషన్ దందా సాగుతుందని 'వార్త' కథనంతో మంగళవారం ప్రచురితమవ్వగా అయితే మాకేంటి అంటున్నట్లు దలారీ వ్యవస్థకు పాల్పడుతున్న దళారీలతో పాటు అందుకు చేతులు కలిపిన కొంతమంది అనూహ్య వ్యక్తులతో అయితే మాకేంటీ అన్నట్లుగా గర్వంగా వ్యవహరించడం గమనార్హం. ఓవైపు ప్రభుత్వ పరంగా ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తు లూఠీ చేస్తున్నట్లు కథనం సారంశం అయిన నేపథ్యంలో తిరుగుబాటుగా దళారీలు అందుకు కొమ్ముకాస్తున్న ప్రత్యక్ష పరోక్షంగా ఉంటున్న మీడియా, శాఖల అధికారులు ఇలాంటివీ మాములే అన్నట్లు అభయం కల్పించినట్లు విశ్వసనీయ సమాచారం.

2 లో..

### నాడు లక్ష్మారెడ్డి..

# నేడు శ్రీపాల్‌రెడ్డి



**గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి గెలుపు గూడూరు ప్రాంతానికి ప్రత్యేకతను తెచ్చిపెట్టింది. సుమారు ఆరు దశాబ్దాల తరువాత ఈ గడ్డ నుండి రాష్ట్ర చట్ట సభలోకి అడుగుపెడుతున్న ఘనత ఆయనకే దక్కింది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో గూడూరు పేరును మరోమారు చేర్చనున్న శ్రీపాల్‌రెడ్డి బాల్యం గూడూరు నుండే మొదలైంది. ఆయన పుట్టి పెరిగిన గడ్డ నుండే రెండవ ఎమ్మెల్సీగా శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టబోతున్నారు. గతంలో 1960–67 ప్రాంతంలో గూడూరుకు చెందిన ఏపూరు లక్ష్మారెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇక్కడి నుండి శాసనమండలికి రెండు దఫాలుగా ప్రాతినిథ్యం వహించారు. ఆయన హయాంలోనే గూడూరు సమితి కేంద్రంగా అభివృద్ధి చెందగా ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా ఏర్పాటైందని అప్పటి పెద్దలు చెపుతారు.

2 లో..

గూడూరు బిడ్డకు దక్కిన అవకాశం

ఎమ్మెల్సీ బరిలో 2651 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన శ్రీపాల్‌రెడ్డి

రెండవ ఎమ్మెల్సీగా శాసనమండలికి



### వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణ ఉద్రిక్తత..

# సర్వేను అడ్డుకున్న రైతులు

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్‌కు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని అన్నదాతలు మంగళవారం ఉదయం నిరసనకు దిగారు. నక్కలపల్లి రోడ్డు తీసేయవద్దని డిమాండ్ చేస్తున్నారు. తమకు రోడ్డు మార్గం చూపాలని ఆందోళనకు దిగారు రైతులు. ఆందోళనలో భారీగా మహిళలు పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే మామూనూరు ఎయిర్‌పోర్టు వద్దకు భారీగా పోలీసులు మోహరించారు.

2లో..

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు.. సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా

మొదటిపేజీ తరువాయి

### గ్రేస్ పీరియడ్

తెలంగాణ ఇంటర్ బోర్డు ఇటీవల కీలక నిర్ణయాలు తీసుకుంది. పరీక్షా కేంద్రాల్లో గేట్లు పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మూసివేయాలని నిబంధన ఉన్నప్పటికీ, విద్యార్థుల సౌలభ్యం దృష్ట్యా 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. గతంలో, ఈ నిబంధన కఠినంగా అమలుచేయడంతో ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేకపోయారు. గత ఏడాది కూడా ఈ నిబంధన సడలించడంతో ఈ సారి కూడా అదే విధానం కొనసాగించనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

### భద్రతా ఏర్పాట్లు

ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించినట్లు బోర్డు వెల్లడించింది. ఇది విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సులభంగా గుర్తించేందుకు ఉపయోగపడుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ 163 విధానం అమలులో ఉండనుంది. ప్రతి పరీక్షా కేంద్రంలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా పెట్టనున్నారు. పరీక్షా పత్రాలు ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్లకు చేరుకున్నాయి.

### భారీ ఏర్పాట్లు

పరీక్షల పర్యవేక్షణకు 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, 124 మంది సిట్టింగ్ స్క్వాడ్స్ నియమితులయ్యారు. అవకతవకలు జరుగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

### తదుపరి చర్యలు

విద్యార్థులకు పరీక్షల గురించి ఎటువంటి సందేహాలైనా ఉంటే 92402 05555 టోల్ ఫ్రీ నంబర్‌తో పాటు, జిల్లా కంట్రోల్ రూమ్ ఇన్‌చార్జ్ నంబర్లను సంప్రదించాలని ఇంటర్ బోర్డు సూచించింది. ఈసారి పరీక్షల నిర్వహణలో సాంకేతిక ఆధునికతను వినియోగించడం, భద్రతా చర్యలు పెంచడం విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరింత భరోసా కలిగించనుంది.

### నిమిషం నిబంధన

ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన ఎప్పటి నుంచో అమలవుతుంది. ఈ నిబంధన కారణంగా గతంలో పరీక్షకు ఆలస్యంగా వచ్చిన పలువురు విద్యార్థులు త్రుటిలో అవకాశాలు చేజార్చుకున్నారు. గత ఏడాది (2024) మార్చిలో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు తొలిరోజే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ విద్యార్థి పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా చేరుకోవడంతో సదరు విద్యార్థిని పరీక్షకు అనుమతించలేదు. దీంతో ఆ విద్యార్థి అదే రోజు ఆత్మహత్యకు పాల్పడటం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. దీంతో గత ఏడాది నుంచి నిమిషం నిబంధన ఎత్తివేశారు. ఈ సారి కూడా దీనిని అమలు చేస్తున్నట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది.

### హన్మకొండ జిల్లావ్యాప్తంగా పరీక్ష రాయనున్న 39980 మంది విద్యార్థులు

పరీక్షల నేపథ్యంలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ 18397 మంది విద్యార్థులు, సెకండియర్లో 19480 మొత్తం 37877 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వొకేషనల్ మొదటిసంవత్సరం విద్యార్థులు 1146, రెండో సంవత్సరం విద్యార్థులు 857.. మొత్తం వొకేషనల్ విద్యార్థులు 2103 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

55 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 55 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 42 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్స్, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షణ ఉండనుంది. 9 మంది కస్టోడియాన్ని ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ(డీఈసీ) ,ఇద్దరు సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్, ఒక సీనియర్ లెక్చరర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖాధికారి జి. గోపాల్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామని.. కమాండ్ కంట్రోల్ హైదరాబాద్ నుంచి ఉండగా హనుమకొండ డీఐఈవో కార్యాలయం నుంచి కంట్రోల్ రూం పనిచేస్తుందని ఆయన వివరించారు.

### పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం: సీపీ

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో ఇవాళ్టి నుండి ఈ నెల 25వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఇవాళ్టి నుంచి గుంపులు ఉండడం, ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయన్నారు. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# నాడు లక్ష్మారెడ్డి...నేడు శ్రీపాల్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రాంతం నుండి రెండవ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి శాసనమండలిలో అడుగుపెట్టబోతున్నారు. పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతూ అదే సంఘం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో నిలిచిన శ్రీపాల్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై 2651 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో శ్రీపాల్‌రెడ్డి గూడూరు గడ్డ నుండి శాసనమండలికి వెళుతున్న రెండవ వ్యక్తిగా చరిత్రలో నిలవనున్నారు.



శ్రీపాల్‌రెడ్డి గెలుపును హర్షిస్తూ గూడూరులో సోమవారం రాత్రి సంబురాలు జరుపుకున్నారు. పిఆర్టీయు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. పిఆర్టీయు మండల అధ్యక్షుడిగా అందిపుచ్చుకున్న అవకాశంతో శ్రీపాల్‌రెడ్డి ఆ తర్వాత తన సేవలను విస్తరిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రెండేళ్లుగా కొనసాగుతున్నారు. తాజాగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో నిలిచి విజయకేతనం ఎగురవేసారు.

### గూడూరు నుండి హైదరాబాద్ వరకు.....

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రాష్ట్ర శాసనమండలిలో అడుగుపెట్టబోతున్న పింగిలి శ్రీపాల్‌రెడ్డి పుట్టిన గడ్డ గూడూరు నుండి హైదరాబాద్ వరకు కొనసాగిన ఆయన ప్రస్థానం ఈ విధంగా ఉంది. ఒకప్పుడు కుగ్రామంగా ఉన్న గూడూరులోని మధ్య తరగతి రైతు కుటుంబంలో 1973లో జన్మించిన శ్రీపాల్‌రెడ్డి తన ప్రాథమిక విద్యను గూడూరు పాఠశాలలోనే కొనసాగించారు. యాభయ్యేళ్ల క్రితం గూడూరు బ్రాంచి పోస్టుమాస్టర్‌గా పని చేసిన పింగిలి రాంరెడ్డికి సత్యనారాయణరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విజయపాల్‌రెడ్డిలు ముగ్గురు సంతానం కాగా వీరు ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులే కావడం విశేషం. వీరి బాల్యం



గూడూరులోనే కొనసాగగా 1979లో రాంరెడ్డి పోస్టల్‌శాఖలో పదోన్నతిపై వరంగల్‌కు వెళ్లిపోయారు. కొంతకాలం తర్వాత అక్కడే స్థిరపడిపోయిన రాంరెడ్డి పిల్లల చదువులను కూడా అక్కడే కొనసాగించారు. రెండవ వాడైన శ్రీపాల్‌రెడ్డి ప్రాథమిక విద్యను గూడూరు పాఠశాలలో పూర్తి చేయగా ఆ తర్వాత ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిఇడి వరంగల్‌లో పూర్తి చేసారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నెక్కొండ మండలంలో కొలువులో చేరి తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. కొంతకాలం సర్వీస్ పూర్తి చేసిన తర్వాత ఉపాధ్యాయ సంఘ కార్యకలాపాల్లో క్రమంగా కీలక భూమికను పోషిస్తూ పిఆర్టీయులో మండల స్థాయి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదిగారు. ఆయన ఇద్దరు సోదరుల్లో సత్యనారాయణరెడ్డి దేవునూరులో స్కూల్ అసిస్టెంట్‌గా, విజయపాల్‌రెడ్డి మొగుళ్లపల్లిలో గెజిటెడ్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీపాల్‌రెడ్డి సతీమణి నవిత ఇంజనీరింగ్ కాళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తుండగా వారికి కొడుకు లక్ష్మీనర్సింహారెడ్డి, కూతురు శ్రీవైష్ణవి ఉన్నారు. కాగా ఎమ్మెల్సీగా గెలిచిన శ్రీపాల్‌రెడ్డి తన స్వగ్రామమైన గూడూరు అభివృద్దికి తన వంతు సాయమందిస్తారని స్థానికులు ఆశిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్దిలో వెనకబడి ఉన్న గూడూరు ప్రాంతంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలు పకడ్బందీగా ఉండాలి

**మౌళిక వసతులు, కనీస సౌకర్యాలు గల కేంద్రాలను గుర్తించండి.**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ కలెక్టరేట్ మార్చి 4 ప్రభాతవార్త:**

జాతీయ అర్హత ప్రవే పరీక్ష(నీట్)-2025 నిర్వహణకు జిల్లాలో పరీక్ష కేంద్రాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మే 4న జరిగే ఖినీట్‌ఖి పరీక్ష నిర్వహణ, సెంటర్ల ఎంపిక, కనీస సౌకర్యాల కల్పనపై మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షకు హన్మకొండ, వరంగల్ జిల్లాల్లోని సుమారు 6300 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి అవసరమైన సెంటర్లు , 20 గదుల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు లేదా కళాశాలలను గుర్తించాలని చెప్పారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీ టీవీల పర్యవేక్షణ, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండే వాటిని పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఈఓ జ్ఞానేశ్వర్, పరీక్షల కోఆర్డినేటర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# అయితే మాకేంటీ..?

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికీ తాను రేషన్ మిల్లర్ల దళారీలకు బ్యాక్ గ్రౌండ్‌గా ఉన్నట్లు అందరికీ తెలుస్తు తెలియపరుచుకుంటున్నా కానీ తనకేమి అయితది అన్నట్లు భింక ప్రదర్శన మాత్రం తగ్గన్నట్లుగా లేదని పలువురు చర్చించుకుంటున్నారు. పేదోడి సోమ్మును దళారుల రేపేనా కాజేస్తు మరో పక్కా అదే బియ్యంను మరో దళారీ రూపేనా సోమ్ము చేసుకుంటూ విక్రయిస్తుంటే రెక్కడితే డొక్కాడని జీవితాలల్లో దళారీ వ్యవస్థకు అండగా నిలుస్తున్న వారు లైట్ తీసుకోవడంలో మతలబు ఏంటోనని పలువురు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికే కొంతమంది పేద ప్రజల రేషన్ బియ్యం అధికారుల అండ లేనిదే ఇన్ని వ్యవహారాల తావునిస్తుందా అనే కోణంలో ఆలోచన చేస్తున్నారు. ఈదందాలో ఎవరి పాత్ర ఎంతెంత ఉందో ప్రజల సహకారంతో తేటతెల్లం అయ్యేందుకు త్వరలోనే తెలుస్తుంది. ఈవిషయంలో స్పందించే అధికారులు మాత్రం నిర్లిగ్పిక్తంగా ఉండడం గమనార్హం.

## వరంగల్ ఎయిర్‌పోర్టు భూసేకరణ ఉద్రిక్తత..

# సర్వేను అడ్డుకున్న రైతులు

మొదటిపేజీ తరువాయి

మామునూరు ఎయిర్‌పోర్టు రావడం సంతోషకరమే అయినా భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మామునూరుకు సమీపంలో ఉన్న గవిచర్ల క్రాస్ రోడ్డు మీదుగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, నెక్కొండ వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ఎయిర్‌పోర్టులో కలిసిపోతుంది. రహదారి మూసివేస్తుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్కలపల్లి ప్రధాన రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు.

### మేము వ్యతిరేకం కాదు.. కానీ: రైతులు

ఎయిర్‌పోర్టును తామేమి వ్యతిరేకించడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక్కడ విమానాశ్రయం రావడం సంతోషకరమన్నారు. ఎయిర్‌పోర్టు రావడం వల్ల ఎంతైతే లాభపడుతున్నామో.. అంతకంటే ఎక్కువ నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాకపోవడంతో ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. మార్కెట్ వాల్యూ ప్రకారమే రేట్ ఇస్తామని లేదా రైతులు కోరుకున్న చోటే వ్యవసాయ ఆమోద యోగ్యమైన భూములు ఇస్తామని మంత్రి సురేఖ చెప్పారని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు భూములకు భూమి ఇవ్వకపోవడమే కాకుండా.. తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని కూడా మూసి వేస్తున్నారని.. అంతే కాకుండా కొత్తగా రోడ్డు మార్గానికి ప్రభుత్వం ఆసక్తి చూపించడం లేదని అన్నదాతలు వాపోయారు. తమకు కచ్చితంగా న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### అధికారులను అడ్డుకున్న రైతులు.. నిలిచిన సర్వే

తెలంగాణ రెండవ ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం అయిన నేపథ్యంలో ఇక్కడ భూసేకరణకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా నిన్న భూసేకరణ సర్వే చేయాలని నిర్ణయించారు అధికారులు. అయితే సర్వేను అడ్డుకునేందుకు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు తరలివచ్చారు. దీంతో ఎయిర్ పోర్ట్ భూసేకరణ సర్వేకోసం హనుమకొండ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వరరావు అక్కడకు వెళ్లారు. దీంతో అధికారులను రైతులు, మహిళలు నిలదీశారు. తమకు న్యాయం చేయాలని అధికారులను నిర్వాసితులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కలెక్టర్‌తో వరంగల్ ఆర్డీవో, తహసీల్దార్ ఫోన్‌లో సంప్రదింపులు జరుపారు. ప్రస్తుతం భూసేకరణ సర్వే తాత్కాలికంగా నిలిచిపోయింది.





## కస్తూర్భా బాలికలకు పరీక్షా సామాగ్రి పంపిణి

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని కస్తూర్భాగాంధీ బాలికల గురుకులం విద్యార్థినిలకు దాతలు పరీక్షా సామాగ్రిని అందించారు. స్థానిక దాత పసునూరి రఘు అనే వ్యక్తి విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పరీక్షా సమాగ్రిని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా గురుకులం స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి మాట్లాడుతూ మెకానిక్‌గా పనిచేసుకుంటున్న వ్యక్తి ఇలా విద్యార్థుల కోసం ముందుకు రావడం ముందుకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. స్వలాభం కాకుండా పేద విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి వ్యక్తి ఇచ్చిన సహకారాన్ని వినియోగించుకుంటూ విద్యార్థులు రాణించాలన్నారు. స్థానికులు బర్ల దేవదాసు, ఎంఆర్‌పిఎస్ డివిజన్ అధ్యక్షుడు ఉప్పలయ్య, జిల్లా అధికార ప్రతినిధి నర్మెట్ట యాదగిరి, కేశపాక వంశీ, బొమ్మెర రవీందర్, ఉపాధ్యాయునీలు సుజాత, శాహీనా, ఉమ, రాజ్యలక్ష్మి, యశోద, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో స్వయం పాలన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని పలు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి పాఠాలు బోధించడం ఎంతో ఆకట్టుకుంది. కాగా ఇందులో డీఈవోగా టేకుల క్రాంతి, ఏఎంవోగా బిశెట్టి రిషి, ఎంఈవోగా ఎస్‌కే. అప్సర్, పాఠశాల మెచ్‌ఎంగా చిరుతం సౌమ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పాపమ్మ, ఉపాధ్యాయులు కిషోర్, రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పరపల్లిలో....:** ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి పాటాలు బోధించారు. ఇందులో డిఈవోగా చైతన్య, ఎంఈవోగా శృతి, హెచ్‌ఎంగా శ్రీజ, పీఈటీలుగా అభిలాష్, రమేష్, స్రవంతి, జూనియర్ అసిస్టెంట్‌గా పాష, శ్రీకాంత్, అటేండర్‌గా సన్నిలు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాల హెచ్‌ఎం జయ, ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, స్వప్న, ఇందిర, జావిద్‌లు పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా సుందర్, సతీష్‌కుమార్‌లు వ్యవహరించారు.

## లోడి సంస్థ ఆధ్వర్యంలో ముళ్లచెట్ల తొలగింపు

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో లోడి సాంఘీక స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ముళ్ల చెట్ల తొలగించే కార్యక్రమం చేపట్టారు. గ్రామ మాజి సర్పంచ్ బాదావత్ రజిత– వీరన్ననాయక్ విన్నపం మేరకు సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు పనులు చేపట్టారు. గ్రామ సమీపంలోని తొర్రగుట్ట చెరువుకట్టపై ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, ముండ్ల చెట్లను తొలగించే పనులు చేపట్టారు. కట్ట ఇరుకుగా ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నందున ఈ పనులు చేయడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఇందుకు సహకరించిన లోడి సంస్థ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు, జనగాం రమేష్, బానోతు రవి, భూక్య భద్రు తదితరులు ఉన్నారు.




# అప్పడే పుట్టిన శిశువుకు ముర్రిపాలు పట్టించాలి

దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రిపాలు పట్టిస్తే ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాలు పైబడిన వారికి గ్రామాల్లో బీపీ, షుగర్ పరీక్షలు చేయాలన్నారు. కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాదిపై అవగాహన కల్పించి ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది సర్వే చేయాలన్నారు. పుట్టినప్పటి నుండి పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలన్నారు. వేసవిలో ఉపకేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో



ప్రజలకు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండాకాలంలో బయటకు వెళ్లే ముందు తలకు తలపాక చుట్టుకొని వెళ్లాలన్నారు. తెల్లటి, కాటన్ దుస్తులు తప్పకుండా వేసుకోవాలన్నారు. ఎండలో వెళ్లి ఇంటికి రాగానే చల్లటి పానియాలు త్రాగవద్దన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్లు రాకేష్, భరత్‌కుమార్, పృద్వీరాజ్, వనమాల, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, శృతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్వప్న, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, చాణిక్య, సాయికుమార్, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, రజిత, కోమల, సునిత, ప్రభావతి, ఆశాలు, ఉల్లేరావు జయశ్రీ, రాధిక, నిర్మల, భాగ్యలక్ష్మి, విజయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను మరువలేము

దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త




అమర వీరుల త్యాగాలను ఎప్పుడు మరిచి పోమని ఎంసిపిఐయు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం నాగెల్లి సాంబలక్ష్మి నాల్గవ వర్ధంతి జరిగింది. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా కృషి చేయాలన్నారు. త్యాగాల పునాధులపై ఏర్పడిన ఎంసిపిఐయు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అహర్నిషలు కృషి చేయాలన్నారు. నర్సంపేటలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతానికి తిమ్మంపేట గ్రామం కేంద్రంగా అనేక కష్టాలు, నస్టాలను భరిస్తూ పార్టీ అభివృద్ధికి నాగెల్లి సాంబలక్ష్మి ఎంతో కృషి చేశారన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కార్యదర్శి గాదెగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కోరె కుమారస్వామి, పెద్దారపు రమేష్, కుసుంబ బాబురావు, వెంకన్న, రాగసుధ, నాగెల్లి కొమురయ్య, కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, ఎల్లబోయిన రాజు, నాగెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

## సొసైటి స్పెషల్ ఆఫీసర్‌గా ఈగ వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేకాధికారిగా ఈగ వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సహకార సంఘాన్ని రద్దు చేస్తు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకాధికారిని నియమించింది. ఈ మేరకు ప్రత్యేకాధికారి ఈగ వెంకటేశ్వర్లు సహకార సంఘానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. అనంతరం సొసైటి సిబ్బంది ప్రత్యేకాధికారిని కలిశారు. దీంతో ప్రస్తుతం సొసైటి ప్రత్యేకాధికారి పాలనలోకి వచ్చినట్లయింది.

## విద్యుత్‌ఘాతంతో యువకుడు మృతి

మరిపెడ,మార్చి 4,ప్రభాతవార్త:

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం శివారు జర్పులతండాలో మంగళవారం చోటుచేసుకుంది. మరిపెడ ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జర్పులతండాకు చెందిన జర్పుల శశి(20) బంధువులతో కలసి గ్రామశివారులోని ఆకేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. కరెంట్ తీగలతో చేపలు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుకు విద్యుత్ తీగలు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ముందు జాగ్రత్త తీసుకోకుండా మృతికి కారణమైన జర్పుల శ్రీను, బానోతు లాలు, బానోతు యోగిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా

గోవిందరావుపేట ప్రభాతవార్త.

అదుపుతప్పి ఆటో బోల్తా పడి పలువురికి స్వల్ప గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. కొత్తగూడెం జిల్లా రామారం గ్రామం నుండి మేడారం జాతరకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో మండలంలోని పసర మెద్దులగూడెం గ్రామం నుంచి మెద్దుల గుడేం గ్రామానికి మూడు కిలోమీటర్ల పరిధిలో మూల మలుపు తిరుగుతుండగా కొడిశాల, లింగాల రోడ్డులో ఎదురుగా అత్యధిక వేగంతో వస్తున్న ద్విచక్ర వాహనదారుడుని, తప్పించబోయి ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న పలువురు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద జరిగిన సమయంలో రహదారి వెంట వచ్చేవారు చూసి, గుంతలో ఆటో బోల్తాపడిన సంఘటనలో స్థలంలో ఆటోలో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు. ఏది ఏమైనా మండలంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. స్థానికులు చరణా వానిలో పసర పోలీస్ స్టేషన్ కి సమాచారం పంపించగా, పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, 108 సహాయంతో క్షతగాత్రులను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఓవర్ లోడ్ తో వెళ్తున్నఇసుక లారీ పట్టివేత

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:

మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక లారీని మంగళవారం రెవెన్యూ పోలీస్ సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ (రెవెన్యూ )గంపల శంకర్ పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు ప్రభుత్వం చర్యలు చేపట్టిన యదేచ్ఛగా ఇసుక దందా తెలంగాణ ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టిన ఇసుక అక్రమార్కులు అధికారుల కండ్లుగప్పి యదేచ్ఛగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు అందుకు నిదర్శనం అధిక లోడ్ తో వెళ్తున్న ఇసుకలారీలను పట్టుకోవడమేనని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇసుక లారీలు ఓవర్ లోడ్ తో రోడ్ల పైగుంతలు ఏర్పడి పాడయి పో వడం ప్రమాదాల నియంత్రణ కోసం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకుగత నెల 12వ తారీఖున జిల్లా కలెక్టర్ ఏటూర్ నాగారం మంగపేట తాడ్వాయి ములుగు లలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు అయినప్పటికీ లాభార్జనే ధ్యేయంగా ఇసుక రీచ్ ల వారు లారీలలో అధిక లోడ్ ఇసుకను నింపుతూ ప్రభుత్వ ఆదేశాలను పెడచెవున పెడుతున్నట్లు పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అధికారులు స్పందించి ఇసుక రీచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక సరఫరా చేసి ప్రజలకు భద్రత కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు



# కాటారం వార్త

# రోగి అంబులెన్స్ లో గడిపే ప్రతిక్షణం అత్యంత కీలకం

**తాడిచర్ల మెడికల్ ఆఫీసర్ వినయ్ భాస్కర్**

*మల్హార్ రావు, మార్చి4, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆశ ఏ నేమ్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండల కేంద్రానికి నూతనంగా కేటాయించిన 108 వాహనం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా రోగి అంబులెన్స్ లో గడిపే ప్రతిక్షణం అత్యంత కీలకమని, అలాంటి కీలక సమయాన్ని వృధా



చేయకుండా చాలా నేర్పరిగా వ్యవహరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. 108 ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం ఆఫీసర్ పాటి శివకుమార్ మరియు భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ మాట్లాడుతూ 108 అంబులెన్స్ వాహనంలో అందుబాటులో ఉన్నటువంటి అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. అదేవిధంగా 108 సర్వీస్, 102 సర్వీస్, అదేవిధంగా , నియో నటల్ సేవలు నీబీళీ(పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించు కోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ సమావేశంలో పి ఎస్ సి హెల్త్ అసిస్టెంట్ నాగరాజు మరియు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మరియు 108 స్టాఫ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మహేష్, పైలట్ సంపత్ పాల్గొన్నారు.

## శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల విజయం

**పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్**

**ఘనంగా మండల కేంద్రంలో విజయోత్సవ వేడుకలు**

*గణపురం మార్చి 04 ప్రభాతవార్త*



వరంగల్ఖమ్మంనల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయ లోక విజయమని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్ పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించడంతో మంగళవారం పలు పాఠశాలల్లో పీఆర్టీయూటీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో టపాసులు కాల్చారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో ఉపాధ్యాయ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అందరికీ అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దూలం కుమారస్వామి గౌడ్, పీఆర్టీయూటీఎస్ మండల బాధ్యుడు రఘునాథ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, యుగంధర్ బాపు రాజేందర్, స్రవంతి బాబురావు, చందు, శ్రావణ్, చంద్రమోళి, జలంధర్, తిరుపతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, పద్మ, రేఖ, కుమారస్వామి, రాంబాబు, ముస్తఫా, జోష్న, అఫ్రోజ్, చంద్రకళ, సుధాకర్ రెడ్డి సాంబయ్య, భాస్కర్, విజయలక్ష్మి, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్టియు విజయోత్సవ సంబురాలు

*గార్ల, మార్చి4 ప్రభాతవార్త:*



ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సి ఎన్నికల్లో టిఎస్ పిఆర్టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పిఆర్టియు టిఎస్ మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ ఆద్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల27న జరిగిన ఎమ్మెల్సి ఎన్నికల్లో ప్రభుత్వం వెలువడించిన ఫలితాల ప్రకారం ఘనవిజయం సాధించినందుకు అందుకు అధికసంఖ్యలో ప్రాధాన్యతను ఇచ్చి గెలుపుకు కృషి చేసిన ప్రభుత్వ, కెజిబివి, వివిధ ప్రవేటు యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాద్యాయులందరికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సిగా లేనప్పుడే 30శాతం ఫిట్మెంట్ని మాజి ముఖ్యమంత్రి చేత అసెంబ్లిలో ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. కెజిబివిలో పనిచేస్తున్న ఉపాద్యాయులకు మినిమం టైంస్కేల్, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాద్యాయులకు కార్పోరేట్ వైద్యం అందేలా, హెల్త్ స్కీంలు అమలుకు కృషి జరుగుతుందని, ప్రమోషన్లు త్వరలో ఇప్పించుటకు ఎమ్మెల్సి అభ్యర్థి ద్వారా అమలు చేయుటకు తప్పక కృషి జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మహమూద్ అలీ, రాష్ట్రకార్యదర్శి సురేందర్రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, యాఇక్టవ్ బాద్యులు రమేష్, పద్మావతి, సంపత్కుమార్, చార్యులు, ఫయాజ్, వీరస్వామి, కన్నయ్య, తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

*మల్హార్ రావు, మార్చి 4, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇందారపు మల్లేష్( హనుమంతు) , ఇందారపు దుర్గమ్మ కుటుంబ సభ్యులకు మంథని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. అదేవిధంగా ఉమ్మడి పెద్ద తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావు పల్లి చెందిన తోట చంద్రయ్య, అజ్మీర రాజు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మండల నాయకులు వాలా యాదగిరి రావు, ఆడ్వాలపల్లి,పెద్దతూండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర శంకర్ నాయక్, నార రమేష్ మరియు మాజీ సర్పంచ్ బండారి సమ్మయ్య, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు అజ్మీర బాలాజీ నాయక్, బానోత్ సమ్మయ్య, రఘు వరణ్,రాజేందర్, జక్కుల లక్ష్మయ్య,నల్లాల బుచ్చిరెడ్డి, మందపల్లి శ్రీధర్, తోట శంకర్, తోట స్వామి, తోట శ్రీను,తోట బాపు, కందుగుల రఘుపతి, ప్రసాదు. నార సమ్మయ్య. కందునూరు సది, బండరాజు. అజ్మీర రాజు నాయక్, అజ్మీరా దేవేందర్, అడ్వాల రమేష్,నాంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లైన్ మెన్ దివస్ వేడుకలు

*మహాముత్తారం, మార్చి 4, ప్రభాతవార్త*



సంస్థలో క్షేత్ర స్థాయిలో పని చేసే యుద్ధ వీరులు, అన్మ్యాన్డ్, ఆర్టిషన్స్ , జేఎల్ ఎం , ఏ ఎల్ ఎం , ఎల్ ఎం , ఎల్ ఐ , ఎస్ ఆర్ . ఎల్ ఐ , ఫోర్ మెన్ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక వందనం మరియు అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. నిత్యం నాణ్యమైన మరియు అంతరాయంలేని విద్యుత్ సరఫరా అందించేందుకు, పంపిణీ లైన్లు మరియు ఉపకరణాలను నిర్వహించేందుకు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ మరియు అత్యవసర సేవలకు స్పందించేందుకు, వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు, బిల్లింగ్ మరియు వసూళ్ల చేపట్టేందుకు, అలాగే వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు మీరు చేస్తున్న అంకితభావ సేవ ప్రశంసనీయం అని అన్నారు.ఎన్పీడీసీఎల్ కుటుంబంలోని సభ్యులుగా, సంస్థను దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్ )గా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు సాగాలన్నారు. భద్రతపై అవగాహన పెంచుకోవాలిల్ని , నిబంధనలు పాటించాలని , శిక్షణ పొందాలని మరియు సహోద్యోగులకు అప్రమత్తం చేయాలని, భద్రత కుటుంబ సంక్షేమం సంస్థకు మించినది లేదన్నారు.సంస్థ పరంగా ఎల్లప్పుడూ శ్రేయస్సు కోరి, మీకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ వర్రే కొమురయ్య, లైన్ ఇన్స్పెక్టర్ లు ఆర్.కుమారస్వామి, బి.బిక్యా నాయక్,లైన్ మెన్ దశరథం , అసిస్టెంట్ లైన్ మాన్ కె. రమేష్, ఎం.సురేష్, అన్మ్యాన్డ్ పీ సురేష్, కె.రమేష్, పి.రవీందర్, ఆర్.సమ్మయ్య, ఎం.కృష్ణ మూర్తి తదితరులు ఉన్నారు.

## మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 ఏండ్ల జైలు శిక్ష

**25 వేల రూపాయల జరిమానా**

*మహాముత్తారం, మార్చి 4, ప్రభాతవార్త*



మహాముతారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య ( 46)అను అతడు 2019 వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతిని అత్యాచారం చేసినందుకు గాను అతనిపై అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద అప్పటీ అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఉన్న ఎస్సై బి రాము కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సీఐ కే . శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసినారని తెలిపారు. ఆ తర్వాత సిఐ బి. హథిరాం మరి కొంతమంది సాక్షులను విచారించగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బి.కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణలో నిందితుడు అట్టెం మల్లయ్య పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి పి . నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష మరియు 25,000 ల రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇట్టికేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ జి . వెంకన్న ఏ ఎస్సై ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ కే . రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని, కాటారం సీఐ నాగార్జున రావు, అడవి ముత్తారం ఎస్సై పి . మహేందర్ కుమార్లను, పీపీ , కోర్టు లైజన్నిగ్ ఆఫీసర్, కోర్టు పిసిలను అభినందించినట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించిన పోలీసులు

*బయ్యారం,మార్చి 4,ప్రభాతవార్త:*

బయ్యారం మండలానికి చెందిన పెసర అశోక్రెడ్డి తన ఇంటి నుండి బయ్యారం మెయిన్ రోడ్డుకు వస్తున్న క్రమంలో తన ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే బయ్యారం పోలీసులకు పిర్యాదు చేశాడు. పోలీసులు ప్రస్తుత నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మొబైల్ఫోన్ కనుగొని మంగళవారం బయ్యారం సిఐ రవికుమార్ చేతుల మీదుగా బాధితునికి అందించారు. ఈ సందర్భంగా బాధితుడు బయ్యారం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# హడలెత్తిస్తున్న తనిఖీలు..!

**ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు**

**రోడ్డెక్కితే జరిమానా కట్టాల్సిన పరిస్థితి**

**ఫ్యామిలీతో వెళ్తున్నా బండి ఆపాల్సిందే..**

**స్థానికంగా తిరిగే వాళ్లనూ వదలడం లేదు**

**ప్రమాదాల నియంత్రణకే అంటున్న శాఖ అధికారులు**

*(పరకాల ప్రభాత వార్త )*

కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపం.. అన్న చందంగా తయారైంది వాహనాల తనిఖీ వ్యవహారం. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు అంటూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు పరకాల డివిజన్ లో వాహనాల తనిఖీ విస్తృతంగా చేపడుతుండగా, రోడ్డెక్కితే చాలు తమను పోలీసులు ఆపుతున్నారని.. ఏదో ఒక కారణాన్ని చూపుతూ జరిమానా విధిస్తున్నారని వాహనదారులు అంటున్నారు. వాహనాల తనిఖీ సమయంలో కొందరు వాహనదారులు పోలీసు సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. తనిఖీలతో జనాలు హడలు: ట్రాఫిక్ నిబంధనల పేరుతో డివిజన్ లో పోలీసులు చేపడుతున్న వాహనాల తనిఖీలతో జనాలు హడలెత్తుతున్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను ఆపుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఏదో అత్యవసర పని మీద హడావుడిలో బండి తీసి బయటికి వెళ్తే జరిమానా కట్టాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. భార్యతో కలిసి గుడికి వెళ్తున్నా వదలడం లేదని కొందరు, ఇంటి నుంచి కార్యాలయానికి, దుకాణాలకు వెళ్లే వారికి హెల్మెట్ లేదంటూ ఫైన్లు వేస్తున్నారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకల్ గా తిరిగేటప్పుడు హెల్మెట్ పెట్టుకుని వెళ్లలేమని వాహనదారులు పలుమార్లు పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఘటనలున్నాయి. పోలీసులకు తలనొప్పిగా మారిన తనిఖీలా వ్యవహారం: తనిఖీల వ్యవహారం వాహనదారులతోపాటు పోలీసులకూ తలనొప్పిగా మారుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనల అమలు కోసం పోలీసులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండగా, రోడ్లపై పోలీసులను చూస్తున్న వాహనదారులు విసుగెత్తి వారితో వాగ్వాదానికి దిగుతున్నారు. పరకాల పురపాలక పరిధిలో తిరిగే వాళ్లను కూడా ఇబ్బంది పెడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భార్యాపిల్లలతో కలిసి వెళ్తున్నప్పుడు కూడా పోలీసులు ఆపి ఇబ్బంది పెడుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. పట్టణంలో మార్కెట్ కు వెళ్లిన సమయంలో వాహనాలను పార్కింగ్ చేయడానికే స్థలం ఉండడం లేదని, అదే సమయంలో హెల్మెట్ లేదంటూ ఫోటోలు తీసి జరిమానా విధిస్తున్నారంటున్నారు. పరకాల డివిజన్ వ్యాప్తంగా పోలీసులు ప్రతిరోజూ తనిఖీలు చేపడుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమేనని, తనిఖీలతోనైనా మార్పు వస్తుందనే ఉద్దేశంతో రెగ్యులర్ తనిఖీలు చేస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి జరిమానా విధించాల్సిన పోలీసులు.. కుటుంబ సభ్యులతో వెళ్తున్న వారిని, కూరగాయల మూటలతో వెళ్తున్న వారిని ఆపి జరిమానా విధిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, వెల్లంపల్లి రోడ్డు ప్రాంతాల్లో నిత్యావసరాలు, కూరగాయల కొనుగోలు కోసం, ఇతర పనుల కోసం వెళ్లే వారిలో చాలామంది పోలీసుల తనిఖీల సందర్భంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసు కనిపిస్తే ఆగిపోవడమే: రోడ్ల మీద పోలీసులు కనిపించగానే వాహనదారులు ముందుకు వెళ్లకుండా ఎక్కడివారు అక్కడే ఆగిపోతున్నారు. కొన్నిసార్లు పోలీసులు వెళ్లిపోయే వరకు చెట్ల కింద సేద తీరుతున్నారు. మరికొందరు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్తున్నారు. కుటుంబ సభ్యులతో వెళ్తున్న కూడా వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండటంతో వాహనదారులు ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. స్థానికులను కూడా వదలని వైనం: బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్, వెల్లంపల్లి రోడ్డు, హుజురాబాద్ రోడ్డు వరకు ఎక్కడో ఓ చోట పోలీసులు వాహనాలను ఆపుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ కేంద్రంలో వాహనాల పార్కింగ్ కు స్థలం చూపకుండా ట్రాఫిక్ నిబంధనల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ కేంద్రానికి వచ్చే రైతులకు కూడా తనిఖీలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది హెల్మెట్లు ధరిస్తున్నా, డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీలు అంటూ పోలీసులు వారిని ఆపుతున్నారు. దీంతో పోలీసులు కనబడితే చాలు వేరే రోడ్ల గుండా వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.ట్రాఫిక్ రూల్స్ పేరుతో ఇబ్బందులు పెట్టొద్దని వాహనదారులు కోరుతున్నారు.




# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ప్రిన్సిపల్ ప్రొ. జి రాజారెడ్డి**

*ప్రభాత వార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చి 4 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్, ఐ క్యు ఎ సి ఆధ్వర్యంలో, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించడం జరిగిందని



ప్రిన్సిపాల్ డా. జి. రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నేడు సెల్ ఫోన్ ఎక్కువగా చూపటం వల్ల కంటి చూపును కోల్పోతున్నారని, సకాలంలో పరీక్షలు చేయించు కొని తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఈ శిబిరం ఉదయం 10:00 కు ప్రారంభమై మధ్యాహ్నం 3:30 వరకు జరిగిందని తెలిపారు. శిబిరంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు సుమారు 380 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కంటి శిబిరంలో డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి సిబ్బంది హరికృష్ణ, విజయ్ (డిప్యూటీ మేనేజర్) డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్. రవి ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సీతారాం, డా. వినోద్ రావు,డా. గన్ సింగ్, డా. సంధ్యారాణి మరియు హెల్త్ క్లబ్ ఇన్చార్జ్ రోహిణి, కళాశాల ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. శ్రీనాథ్, మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. రవికుమార అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు . అనంతరం ప్రిన్సిపాల్ వారిని సత్కరించారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో వన్యప్రాణి దినోత్సవం

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి రాజారెడ్డి**

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 4 :*

ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రపంచ వన్య ప్రాణుల సంరక్షణ దినోత్సవం, సోమవారం నాడు జరిగింది జరిగింది. వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతపై విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి కే. పురుషోత్తం ప్రసంగించారు. భారత రాజ్యాంగ ఆర్టికల్ 51జి() ప్రకారము ప్రతి ఒక్కరు వన్యప్రాణులను రక్షించాలని జంతువుల పట్ల ప్రేమతో ప్రేమతో వ్యవహరించాలని తెలిపారు. వన్యప్రాణులను రక్షించడానికి అటవీశాఖ ప్రభుత్వాలు ఎన్నో పార్కులు, అభయారన్యాలు నిర్వహిస్తూ ఉందని తెలిపారు. చివరగా వన్యప్రాణి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. మరొక వక్త డా.ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ మాట్లాడుతూ, తాను సుమారుగా 108 జంతువులను కాపాడానని, వన్యప్రాణులతో ప్రయోగాలు చేయడం చాలా కష్టతరమని, రిస్క్ తో కూడుకున్న వ్యవహారం అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వక్తృత్వ పోటీల్లో గెలు పొందిన నలుగురు విద్యార్థులకు మొమెంటోలు బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సదాశయ బాడీ మరియు ఆర్గాన్ డొనేషన్ (ఎన్జీవో) తరఫున శ్రావణ్ కుమార్, ఓ డబ్ల్యు ఎల్ ఎస్ తరఫున నాగేశ్వరరావు, జె వి వి తరఫున వకులాభరణం శ్రీనివాస్, వివిధ శాఖధిపతులు మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

*మార్చి 4, ప్రభాతవార్త బాలసముద్రం :*

రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా సిటిజెన్ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మహిళలకు మంగళవారం రోజున నిత్యావసర సరుకులను మాజీ చీఫ్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు అబ్బు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఉచితంగా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో సర్వమత సౌభ్రాతృత్వం విలసిల్లుతుందని అన్నారు. మత సామరస్యానికి, పరమత సహనానికి తెలంగాణ నెలవని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని వివరించారు. అల్లా కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయని ద్దామని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్ రెడ్డి స్వరూప రాణి, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, మహమ్మూద్ బ్రూహాన్, తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజ మార్గం.

**ఈ నెల 8న మెగా లోక్ అదాలత్.**

**పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు.**

*శాయంపేట మర్చి 4,ప్రభాతవార్త:*

జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ మార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని మంగళవారం పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల 8న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడ దగిన కేసులలో పరకాల కోర్టు లో క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, రోడ్డు ప్రమాధాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సీఐ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# సదరం నుండి యూడిఐడి మార్పులు దివ్యాంగులకు ప్రయోజనం

**ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

*పరకాల మార్చి 4( ప్రభాత వార్త )*

సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగుడు యూనిక్ డిసెబులిటి ఐడి యూడిఐడి నెంబర్ నమోదు చేసుకోవాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా దివ్యాంగులకు ఉపయోగపడేలా సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఏడు రకాల వికలాత్వాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకొని సర్టిఫికెట్ లు ఇస్తుండగా



దివ్యాంగులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా అదనంగా చేర్చి 21 రకాల ను వికలత్వాల గుర్తించినట్లు తెలిపారు. గతంలో మీసేవ ద్వారా మాత్రమే సదరం సర్టిఫికెట్ ల కోసం స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉండేదని ప్రస్తుతం యూడిఐడి ద్వారా ఇంట్లో నుండే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలి

సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని,అధికారులను వేడుకుంటున్న రైతులు..
గతంలో అనేకసార్లు రంగరాయ చెరువు వద్ద నీటి విడుదల చేయాలని విజ్ఞప్తి
పరివాహక ప్రాంత పంట పొలాలను పరిశీలించిన భారాస పార్టీ నేతలు.
వెంటనే పూర్తి స్థాయిలో నీటిని అందించి రైతులను ఆదుకోవాలి
భారాస ములుగు మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి,
గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :** సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టి సాగు చేసుకునే క్రమంలో పంట చేతికి వచ్చే సమయానికి సాగునీరు అంతగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఈరోజు ఉదయం మండలంలోని దేవగిరిపట్నం, చింతలపల్లి,పత్తిపల్లి పరిసర శివారు ప్రాంతాల్లో గల వ్యవసాయ పంట పొలాలను పరిశీలించడానికి స్థానిక నేతలు కలిసి భారాస మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్ గారు ఇతర నాయకులతో కలిసి నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా భారాస నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా దేవగిరిపట్నం చింతలపల్లి పత్తిపల్లి శివారు ప్రాంత రైతులు దాదాపుగా 100 ఎకరాలకు పైగా యాసంగి సీజన్లో వరి పంట వేయగా పక్కన నుండి రంగరాయ చెరువు పక్క నుండి దేవాదుల పైపులైను వెళ్తున్న శివారు ప్రాంతాలకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న కూడా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు అని అన్నారు. ఇందులో భాగంగా గతంలో ఎదల చెరువు లోకి దాదాపుగా 6 ఫీట్ల నీటిని విడుదల చేసినప్పటికీ అవి పూర్తిస్థాయిలో ఆయకట్ట సాగుకు సరిపడగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని అన్నారు కానీ మొర్రి వాని చెరువులో నీటిని విడుదల చేస్తే ఎంతగానో ఆయకట్ట రైతులకు ఉపయోగ పడతాయని ఆయకట్ట పూర్తిస్థాయిలో పంట సాగులోకి వస్తుందని రంగరాయ చెరువు ఆయకట్ట కూడా ఇలాంటి ఇబ్బందులేకుండా సాగు నీరు అందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా రంగరాయ చెరువు వద్ద దేవాదుల పైప్ లైన్ నుంచి నీటి విడుదలకు ఒక పాయింట్ తీసుకుని చెరువులోకి నీటిని విడుదల చేస్తే ఇప్పుడు ఆయకట్ట సాగుతున్న సుమారుగా 100 నుంచి 150 ఎకరాల పంట పొలాలకు సునాయాసంగా నీరు అందించి రైతులకు న్యాయం చేయవచ్చా అని అన్నారు. ప్రభుత్వం జిల్లా యంత్రాంగం వెంటనే సంబంధించిన చర్యలు తీసుకోవాలని మరియు మంత్రివర్యులు సీతక్క గారు ఆయకట్ట రైతుల యొక్క బాధలను దృష్టిలో పెట్టుకొని వెంటనే నీరు విడుదల చేసే విధంగా పంట పొలాలు ఎండిపోకుండా సాగునీరు అందించే యాల నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించాలి అని అన్నారు. గతంలో కూడా రంగరాయ చెరువు వద్ద దేవాదుల నీరు వెళ్లే దారిలో ఒక పాయింట్ తీసుకుని చుట్టుపక్కల దాదాపుగా 9 గ్రామాల శివారు ప్రాంత పొలాలకు నిరంధించేందుకు అనువైన ప్రాంతమని ఆ ప్రాంత రైతులు గత ప్రభుత్వ హయాంలో నుండి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కూడా రైతుల యొక్క ప్రధానమైన బలమైన కాంక్షగా వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఇప్పటికైనా మంత్రి వర్యులు సీతక్క గారు చొరవ తీసుకొని రంగరాయ చెరువు వద్ద దేవాదుల పైపులైనుండి చుట్టుపక్కల గ్రామాలకు నిరంధించేటువంటి కార్యక్రమాన్ని పూర్తి చేయాలని రైతుల తరఫున భారాస నాయకులు ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగా నికి తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం తక్షణమే చొరవ తీసుకొని దేవగిరిపట్నం చింతలపల్లి పత్తిపల్లి శివారు ప్రాంతాలలో పండిస్తున్న పంట పొలాలకు నిరంధించి వెంటనే రైతులను ఆదుకోవాలని లేనియెడల ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బారాస పార్టీ రైతుల తరఫున అండగా నిలబడి రైతులకు న్యాయం జరిగే వరకూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని తెలియజేశారు. ఈరోజు శివారు ప్రాంతాలలో పంట పొలాలను పరిశీలించిన వారిలో మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి గారితో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో పాటు సారయ్య కరణ్ సింగ్ వెంకట్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి శివారు ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# యునోస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.
జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :** యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవా లయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,



రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లైన్ మెన్ దినోత్సవం

వినియోగదారుల ప్రశంసలు పొందాలి రాజు చౌహాన్

**వెంకటాపూర్, మార్చి 4, ప్రభాతవార్త :** నిత్యం నాణ్యమైన మరియు అంతరాయంలేని విద్యుత్ సరఫరా అందించేందుకు, పంపిణీ లైన్లు మరియు ఉప కరణాలను నిర్వహించేందుకు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ మరియు అత్యవసర సేవలకు స్పందించేందుకు,వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు, బిల్లింగ్ మరియు వసూళ్లు చేపట్టేందుకు, అలాగే వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు మరియు నిరంతరం వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న వేంకటాపూర్ విద్యుత్ సిబ్బంది కీ లైన్ మెన్ దినోత్సవం సందర్భంగా సి ఈ/ఒపి 11 శ్రీ రాజ్ చౌహాన్ గారు శుభాకాంక్షలు తెలిపినారు. అదే విధంగా అంకిత భావం తో పని చేస్తూ. వినియోగదారుల ప్రశంశలు పొందాలని,పని చేస్తున్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ లో భాగంగా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని తగు సూచనలు మరియు సలహాలు సూచించారు. అదే విధంగా మన సంస్థను దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థ గా తీర్చిదిద్దాలనే



ఆశయంతో ముందుకు సాగాలి. ఈ లక్ష్య సాధనలో మీ పాత్ర ఎంతో కీలకం. ఈ సందర్భంగా, సంస్థకు మీరు అందిస్తున్న అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు .అదే విధంగా వెళ్తుర్లపల్లీ సబ్ స్టేషన్ లో ఫెయిల్ అయిన పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానం లో నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ పెట్టి ఛార్జ్ చేసినారు. ఈ కార్యక్రమం లో భూపాలపల్లి డిఈ ఎం ఆర్ టి సదానందం గారు, ఏడిఈ ఆపరేషన్ ములుగు వేణుగోపాల్ గారు, ఏ డి ఈ కన్స్ట్రక్షన్ సందీప్ పటేల్ గారు, ఏఈ వెంకటపుర్ ఏఈ రమేష్ గారు, ఎస్ పి ఎం ఏ ఈ బెనర్జీ గారు, వెంకటపూర్ సబ్ ఇంజనీర్ సాంబరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ములుగు వార్త

## మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :**

8మార్చి 2025న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీఎస్ ఐఏఎస్ గారి అనుమతితో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా భాగస్వామ్యంతో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులందరికీ ఈనెల 5 మరియు 6 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈ క్రీడా పోటీలు ఇండోర్ స్టేడియం గిరిజన భవన్ ( బండారు పల్లి రోడ్ ) నందు నిర్వ హించడం జరుగుతుంది. ..కావున ములుగు జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీన నిర్వహించే క్రీడా పోటీలు షటిల్, స్కిప్పింగ్, చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, గన్ని బ్యాగ్, మ్యూజికల్ చైర్, బెలూన్స్. 6వ తేదీన నిర్వహించే క్రీడా పోటీలు తగ్ ఆఫ్ వార్, క్యాండిల్ లైట్ సింగింగ్, క్విజ్, మెమొరీ గేమ్ (బ్రెయిన్ వీటా), అంత్యాక్షరి, బకెట్ అండ్ బాల్, టెన్నికాయిట్.ఈ క్రీడా పోటీలలో పాల్గొనదలచిన వారు వారి పేరును 5వ తేదీన గిరిజన భవన్ లో ఉదయం 10:30 గంటలకు రిసెప్షన్లో నమోదు చేసుకోగలరు.

## నేటి బాలలే రేపటి పౌరులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి



**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడకుల అశోకన్నా గార్ల ఆదేశాల మేరకు యువ నాయకుడు ధనసరి సూర్య గారి సూచనల మేరకు ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాన్లు మరియు కంపాస్ బాక్సులు పెన్నులు మామిడి శెట్టి కోటి గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత ఉన్నత భవిష్యత్తు సీతక్క గారు కూడా ప్రభుత్వ పాఠశాలలను చదువుతూ డాక్టర్ పిహెచ్డి పట్టా పొంది ఈరోజు రాష్ట్ర మంత్రిగా మనందరికీ సేవలు అందిస్తున్నారని విద్యార్థులు సీతక్క గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోటి గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం

**ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :**



ములుగుజిల్లా అంతర్జాతీయ మాన వ హక్కుల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాం ధీనగర్ గ్రామానికి చెంది న బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

# మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన..మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మంత్రి సీతక్క చొరవతో పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి కి మోక్షం...
జేసీబీ సహాయంతో రోడ్ మరమ్మతులు
25 సంవత్సరాల తరువాత తెరుచుకున్న పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి
సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు, ముగ్గులతో అలంకరణ..







ఏటూరునాగారం రూరల్, మార్చి 04, ప్రభాతవార్త : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి 25 సంవత్సరాల తరువాత మంత్రి సీతక్క కృషితో తెరుచుకున్న సందర్భంగా హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు చేసి, సహకరించిన మంత్రి సీతక్క కి, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం చేసి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ, 25 ఏళ్ల తరువాత తెరుచుకున్న రోడ్డు, పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తరువాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది. 2001లో నక్సల్స్ పోలీస్ స్టేషను పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుండి ఉండటంతో, మందుపాతర్లను, ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేసారు. అప్పటి నుండి దాదాపుగా ఇరవై అయిదు ఏళ్ల తరువాత మార్గం సుగమైంది. దీంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాహనదారులు సీతక్క కి, మరియు పోలీస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి మరమ్మతులు చేపిస్తున్నామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, ట్రాన్స్పోర్ట్స్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, కన్నాయిగూడెం మండల అప్సర్ పాషా, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ, దేవులపల్లి విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, గికూరు భాగ్య, చేల వినయ్ కుమార్, మామిడి రాంబాబు, ఈసం నర్సయ్య, సలీమ్, వంగపండ్ల రవి, మాజీ వార్డ్ మెంబెర్ కొండగొర్ల నర్సింహులు, పడిదాల హన్మంత్, కె రంజిత్, జోడే నర్సయ్య, వెలగందుల మాధవ్, జాడి సత్యనారాయణ, తాళ్లపెల్లి నరేందర్, నగవత్ కిరణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్, చంటి, తిప్పనపెల్లి రవీందర్, సుదర్శన్, పాగా నాగరాజు, వలస తిరుపతి, కుక్కల రాములు, కావిరి మొండయ్య, జాడి రామయ్య, జోడే నర్సయ్య, ఈసం జనార్దన్, మాడుగురి ప్రసాద్, కందుకూరి రతన్, సాయిని శ్రీనివాస్, ఎండీ సిరాజ్, కూరపాటి వేణు, కొప్పుల శ్రీనివాస్, శ్రవణ్, భరత్, వికాస్, రమేష్, సునీల్, ముజామిల్, అత్కూరి బిక్షపతి, సద్దాం, ఈసం హరికృష్ణ, పరికి నర్సింగరావు, బెడిక రమేష్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై బిఎస్పి తో కలిసి రండి

బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
తడికల శివకుమార్



**వాజేడు ప్రభాతవార్త** రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి, భద్రాచల నియోజకవర్గ అదన ఇంచార్జి తడికల శివకుమార్ అన్నారు. మంగళవారం వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు, వాజేడు మండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన పాత్రికేయుల ముఖాముఖిలో శివ కుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ. రాజ్యాంగ రక్షణకై పాటు పడుతుందని, రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 12 నుండి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంతంలో 1950 కి పూర్వం నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలని ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా చెప్పినప్పటికీ పాలక ప్రభుత్వాలు అది నెరవేర్చటంలో వైపల్యం చెంది కొన్ని వర్గాల మధ్య అనేక సమస్య లకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 14, ఆర్టికల్ 17, ఆర్టికల్ 21, అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిష్కారం కొరకు బహుజన్ సమాజ్ పార్టీలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఆధిపత్య కులాలలోని పేదలు మహిళలు, బి ఎస్ పి కి రాజ్యాధికారం అందించడం ద్వారా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని పునరుద్ఘాటించారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మత మైనార్టీలు, బహుజన సమాజ్ పార్టీ చేసే సామాజిక ఉద్యమానికి మద్దతుగా నిలవాలని పిలుపు నిచ్చారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ వాజేడు మండల అధ్యక్షునిగా కారం చిరంజీవికి నియామక పత్రాన్ని అందించి నియమించారు. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయాలు బహుజన వాదానిదేనని, ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు అంతా బిఎస్పి తో కలిసి రావాలని కోరారు. అదేవిధంగా కారం చిరంజీవి తన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇచ్చి నియమించుకున్నారు. వాజేడు మండల ఉపాధ్యక్షులుగా దుర్గం దేవ సహాయం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవరావు, కోశాధికారి జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధనపెల్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబర్ కుమ్మరి స్వర బాబు లు నియమించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్ పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగుజిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాం ధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జా తీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మనవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ప్రభుత్వ టీచర్లను కలెక్టర్ తక్షణమే సస్పెండ్ చేయాలి

జై ఆదివాసి యువశక్తి రాష్ట్ర నాయకురాలు ఈసం ఇందు.
ఆదివాసీల ఇండ్లను దౌర్జన్యంగా కూల్చివేసిన ప్రభుత్వ టీచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపురంలో గల ప్రభుత్వ భూమిలో స్థానిక ఆదివాసీలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న భూమిని ఆకుల వారి ఘనపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ టీచర్లు ఇద్దరు ఈ ప్రభుత్వ భూమి తమదేనని వలస గిరిజనేతలతో చేయి కలిపి మంగళవారం ఆదివాసీల ఇండ్లను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఈసం ఇందు ఆరోపించారు. ఏజెన్సీలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతర్లు కొంతమంది ఆదివాసి నాయకులను ప్రలోభ పెట్టి బినామీలుగా పెట్టుకొని వందలు ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం, అధికారులు కూడా ఆదివాసీల తరఫున న్యాయం చేయడం లేదని పైపెచ్చు ప్రశ్నించిన ఆదివాసుల మీదనే తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయని తెలియజేశారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా అనేక భూములు అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ వ్యవస్థ గిరిజనేతర వ్యక్తులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఏజెన్సీలోని చట్టాలను కాపాడడానికి ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం నియమించిన కూడా చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగి అయిన ప్రభుత్వ భూమి ఆక్రమణదారు నెలల క్రితం గిరిజనేతర కిరాయి ముఠాను పట్టుకుని రాత్రికి రాత్రి వారు ఇనుప రాడ్లు, ట్రాక్టర్ డోజర్ తో వచ్చి విచక్షణారహితంగా దాడి చేసి ఇండ్లు కూల్చి హత్యాయత్నం చేసినా వారిపై స్థానిక పోలీసు వారికి ఫిర్యాదు చేసిన కూడా వారిపై చర్యలు లేవని అది అలుసుగా తీసుకొని మళ్ళీ ఈరోజు దాడికి తెగబడ్డారని ఆరోజు పోలీస్ డిపార్ట్మెంట్ కఠినంగా చర్యలు తీసుకొని ఉంటే నేడు ఈ స్థితి వచ్చేది కాదని పైగా పోలీసు డిపార్ట్మెంటు మొత్తం తన వైపే ఉందని చెప్పుకుంటూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన చెందారు. ఆదివాసుల మైన మేము భారత రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏరియాలోని సెంటు భూమిని కూడా అనుభవించే హక్కుదారులమని ఈ విషయాన్ని అధికారులు గమనించాలని లేనిపక్షంలో అధికారులపై కోర్టు మెట్లు ఎక్కడానికి తాము సిద్దమేనని అని తెలిపారు.కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా చట్ట ప్రకారం ఏజెన్సీలోని భూమి కి హక్కుదారులమైన ఆదివాసులపై దాడికి తెగబడి వారి ఇండ్లను కూల్చివేసిన ప్రభుత్వ టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారికి సహకరించిన గిరిజనేతరుల పై ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో జై ఆదివాసి యువశక్తి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రిలే నిరాహార దీక్షలు న్యాయం జరిగే వరకు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బడే సులోచన కృష్ణవేణి,రేణుక,జాను, పాల్గొన్నారు.



# సమానత్వంతోనే సమాజ పురోగతి... కలెక్టర్ ప్రావీణ్య..

ప్రభాతవార్త సుబేదారి:

ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశం పై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళా సాధికారతను సాధించాలని ఆకాంక్షించారు . విద్యా,ఉద్యోగం, ఇలా ఏ రంగంలోనైనా మహిళలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం కోసం కష్టపడి సాధించి నిరూపించుకోవాలన్నారు. స్త్రీ పురుషులు సమానం అనే భావన సమాజంలో నెలకోనాలన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. సమాజంలో మహిళలు అనేక విధాలుగా హింసలను, అవమానాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నేటి అభివృద్ధి చెందిన సమాజంలోనూ అలాంటి పరిస్థితులు పోయి మహిళలకు సమున్నత స్థానం కల్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమాజంలోని బాలికలను, మహిళలను గౌరవించే విధంగా పెంచాలన్నారు. ఎలాంటి అంతరాలు లేకుండా బాలబాలికలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని అన్నారు. నేడు సమాజంలో బాలికలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశాల్లోనూ విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న రంగాలలో మహిళల మరింతగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. విభిన్న రంగాలలో మహిళలు రాణించినప్పుడే సమాజం ఎదుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. బాల బాలికలను సమానంగా తల్లిదండ్రులు పెంచాలన్నారు. భావి జీవితం కోసం ఒక ప్రణాళికతో లక్ష్యం కోసం బాలికలు బాగా చదవాలన్నారు. బాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. ఎంచుకున్న ఏ రంగంలోనైనా ముందుకెళ్లాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని మహిళలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

## మున్సిపల్ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్

పరకాల మార్చి 4 (ప్రభాత వార్త )

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల మున్సిపల్ 10 వ వార్డు మాజీ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ అన్నారు. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లేందుకు పరకాల పట్టణ 10వ వార్డులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య



రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని, రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రక్రియ నిరంతరంగా కొనసాగాలని, అలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పార్టీ జెండా మోసినవారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ ,ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు , పరకాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ,,పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మల్లన్న హుండీ లెక్కింపు

ఐనవోలు,ప్రభాతవార్త

ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మదాయ శాఖ వరం గల్ డివిజన్ పరిశీలకులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హుండీల లె క్కింపు చేపట్టారు.44 రోజులకు గా ను



రూ. 42,64,669 ఆదాయం రా గా వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వా రా రూ.1,35,94,297 ఆదాయం స మకూరగా మొత్తం రూ. 1,78,5 8,966 ల ఆదాయం వచ్చినట్లు ఆ లయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.హుండీలో మిశ్రమ వెం డి,బంగారం లభ్యం కాక సీల్ చేసి తిరిగి హుండీలో వేశారు.కార్య క్రమంలో కానిస్టేబుల్స్ పి.రమేష్ శ్రీనివాస్,ప్రశాంత్,అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు మజ్జిగ అశోక్, రాములు,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబాబాద్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో చిర్రా ఉపేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 4

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ చిర్రా ఉపేంద్ర గారి కుమారుడు చిర్ర నితిన్ మృతి చెందగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రఘాడసానుభూతిని తెలిపిన,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఝాన్సి రెడ్డి గారి వెం టమండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.



# టీఎన్జీవో డైరీ ఆవిష్కరించిన. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ టీ ఎన్ జీ ఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్జీఓస్ డైరీ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ శ్రీ పి ప్రావిణ్య ఐఎఎస్ గారి చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు హనుమకొండ జిల్లాను అభివృద్ధిలో మరియు సంక్షేమ పథకాలు అమలులో అగ్రభాగణ నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులు అందరికీ మార్చి 8 మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యమై కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సిటీ క్యాలెండర్ మరియు పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ లను కలెక్టర్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, మొయిజ్, లక్ష్మీప్రసాద్ ,హనుమకొండ సిటి యూనిట్ అధ్యక్షులు ప్రణయ్ కార్యదర్శి పృథ్వి పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్ కార్యదర్శి నరేష్ జిల్లా నేతలు రాజమోళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజ్యలక్ష్మి, సింధూరాణి , పావని, శ్రీలత, గోపి కిషోర్, రమేష్, రాజీవ్, అనూప్,అశ్విని, శ్రీనివాస్, సుధాకర్, రజిత ,నిఖిల్, రఫీ, వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని..

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్యభాతవార్త సుబేదారి:

మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడల పోటీల ను హనుమకొండ కలెక్టరేట్ లోని లాండ్లో మరియు టీజీవో భవన్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంబి ంచారు.నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఉంటుందని, స్ట్రెస్ రిలీఫ్ కావడానికి పాటల పోటీలు నిర్వహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గిబివీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి గారు, కార్యదర్శి ఫణి కుమార్, సహా అధ్యక్షుడు అనురాధ గారు, నీరజ గారు, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, హేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి లు హాజరయ్యారు.



# రామప్పకు విదేశీ పర్యాటకుల రాక

### ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీల

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మండలంలోని రామప్పలో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన



అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా



ఆయా దేశాల సుందరీమణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ దేవ్ రాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యను బోధించారు. తరగతి గదిలో బోధించే క్రమంలో వారికి ఎదురైన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా దేవరాజ్, ఎంఈవో గా అజ్మీర రామకృష్ణ డీఈవో గా ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయులుగా డింగరి ఫణి కిషోర్, శ్రీజ, సిరి హర్షిని, వినయ్, రామ్ చరణ్, ప్రణయ్, శ్రీనివాస్, రిషిక్ బిందు, నవ్య, కీర్తన లు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బోరు.మంటున్నాయ్..

# మొరాయించిన మోటారు

### వేసవికాలం ప్రారంభంలోనే నీటి కష్టాలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

వేసవికాలం వచ్చిందంటే చాలు ప్రతి గ్రామంలో నీటి సమస్య



ఏర్పడుతుంది.. వేసవికాలం ప్రారంభోత్సవంలోనే ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. వెంకటాపూర్ మండల కేంద్రంలోని బిసి కాలనీలో కాలనీవాసులకు నీళ్ల కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం ప్రారంభ దశలోనే నీటి సమస్య ఉంటే ఎండలు ముదిరాక పరిస్థితి ఎంత తీవ్రంగా మారుతుందోనని కాలనీవాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మొరాయించిన మోటారు**

బిసి కాలనీలోని నర్సరీ వద్ద గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన బోరు నర్సరీ కొరకు ఉపయోగించేవారు. కాలనీ వాసులకు నీటి సమస్య ఉండటంతో స్థానికంగా ఉన్న బోరు నుంచి పైపు లైన్ ద్వారా కాలనీ



వాసులకు నీళ్లను సప్లై చేస్తున్నాయి. దీంతో గత నాలుగు రోజుల క్రితం మోటారు మోరాయించటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించుకున్న మరమ్మతులు చేయించడం లేదని వాపోయారు. దీంతో చేసేదేమి లేక నర్సరీలోని మొక్కల కొరకు ఉపయోగిస్తున్న ట్యాంకులోని నీళ్లను కాలనీవాసులు తమ బిందెలలో పట్టుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మోటారు మరమ్మతులు చేయించి నీటి సమస్యను తీర్చాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

### ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి

### విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్స్ అందజేత

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

నేటి బాలలే రేపటి పౌరులని, చదువుతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ.. ఉన్నత చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, కృషి, పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ సిబ్బందిలు అందిస్తున్న సేవలు అభినందనీయం

### ఎన్పిడిసిఎల్ సిఈ ఆపరేషన్ రాజ్ చౌహన్

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

విద్యుత్ వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు, నిరంతరం వినియోగదారులకు విద్యుత్ సిబ్బందిలు అందిస్తున్న సేవలు అత్యుత్తమైనదని ఎన్ పి డి సి ఎల్ సిఈ ఆపరేషన్ రాజ్ చౌహన్ అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో లైన్ మెన్ దినోత్సవం



సందర్భంగా విద్యుత్ సిబ్బందికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బందీలు అంకిత భావంతో పనిచేస్తూ వినియోగదారుల ప్రశంసలు పొందాలని, విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ లో భాగంగా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. అదే విధంగా మన సంస్థను దేశంలోనే అత్యుత్తమ విద్యుత్ పంపిణీ సంస్థగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు సాగాలని, ఈ లక్ష్యసాధనలో మీ పాత్ర ఎంతో కీలకమని, సంస్థకు మీరు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం వెల్తూర్లపల్లి సబ్ స్టేషన్ లో ఫెయిల్ అయిన పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ సదానందం, ములుగు ఆపరేషన్ ఏడిఈ వేణుగోపాల్, కన్స్ట్రక్షన్ ఏడిఈ సందీప్ పటేల్, ఏఈ రమేష్, ఏఈ బెనర్జీ, సబ్ ఇంజనీర్ సాంబరాజు మరియు సిబ్బందిలు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### రెవెన్యూ వసూళ్ల పురోగతి పై సమీక్షా సమావేశం.

### ఆర్ఐ వారిగా పన్ను వసూళ్ల ను అడిగి తెలుసుకున్న కమిషనర్...

### లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకం గా లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతి పై రెవెన్యూ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐ ల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సం. ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని విడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ ఆర్థిక సం. ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరి కాదన్నా కమిషనర్ ఇప్పటివరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లు ఆర్ ఐ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించిన కమిషనర్ పన్ను వసూళ్ల శాతం లో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ,ప్రసన్న రాణి ,రాజేశ్వర్ ఆర్ ఓ లు యూసూఫొద్దిన్ షహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్షకేంద్రాల పరిశీలన

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, మార్చి4 (ప్రభాతవార్త) :*

మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల ఎంపిక కోసం మంగళవారం జిల్లా కేంద్రంలో గల గీతాంజలి పబ్లిక్ పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి



పరిశీలించారు.జిల్లా నుంచి 850మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, నీట్ జిల్లా కో ఆర్డినేటర్ శిల్పా, సీఐ దామోదర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షాకేంద్రాలను పరిశీలించాం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నీట్ పరీక్షకు పరీక్ష కేంద్రాలను పరిశీలించామని టెలి కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీకి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా నివేదించారు. నీట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి జిల్లా కలెక్టర్లను టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాష క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ మే 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జనగామ జిల్లా కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సిద్దిపేటరోడ్ లోని గీతాంజలి, హైదరాబాద్ రోడ్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలలను, హైవే ప్రక్కన ఉన్న క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌లతో కలిసి సందర్శించి పరిశీలించడం జరిగిందన్నారు.జిల్లా నుంచి 850మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరవుతున్నందున పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సందర్శించి పరిశీలించామన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు విశాలమైన గదులు గాలి, వెలుతురుతో పాటు కూర్చొని పరీక్ష రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించామన్నారు.భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ ఉందన్నారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పంచ సూత్రాలు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*పాలకుర్తి, మార్చి4 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి మండలకేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ప్రత్యేకంగా రూపొందించిన విజయోస్తు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, ప్రైవేటు పాఠశాలల నుండి 668మంది విద్యార్థినీ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ 10వ తరగతి ఒక




ప్రధాన ఘట్టమన్నారు. జీవిత ప్రయాణంలో మరచిపోలేని జ్ఞాపకమన్నారు. ఈ తొలి గెలుపు మీ బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందనీ.. అందుకోసం మీరు క్రమశిక్షణతో, సమయపాలన పాటిస్తూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ఉత్తీర్ణత కావాలంటే పంచసూత్రాలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా చదవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ, గత ప్రశ్నాపత్రాలను ప్రాక్టీసు, మానసిక ఒత్తిడిని అధిగమించాలన్నారు. మంచి ప్రజెంటేషన్ నైపుణ్యాలను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో జిల్లా ఉండే విధంగా ప్రతీఒక్క విద్యార్థి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాడిశెట్టి రమేష్ మాట్లాడుతూ రాబోయే ప్రీఫైనల్ పరీక్షలను కూడా ఫైనల్ పరీక్షలుగా భావించి భయం లేకుండా రాస్తేనే సంవత్సరం పరీక్షలను ఆనందంగా రాసి మంచి ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, జిల్లా పరీక్షల విభాగాధికారి చంద్రభాను, మండల తాసిల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి ఆవులరాములు, మండలవిద్యాధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలి

### - డీసీపీ రాజమహేంద్రనాయక్

*బచ్చన్నపేట, మార్చి4 (ప్రభాతవార్త) :*

రైతాంగానికి, ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఏలాంటి ఆటంకం లేకుండా నిరంతర కృషితో కరెంటు సరఫరా చేసేది విద్యుత్ అధికార సిబ్బందియేనని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ తెలిపారు. మంగళవారం బచ్చన్నపేట మండలంలోని లింగ్రాంగార్డెన్‌లో విద్యుత్ అధికారుల సమావేశం ఎఈ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. విద్యుత్ అధికారుల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రైతాంగానికి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలోను, ఎండ, వాన, పగలు, రాత్రులు అనే తేడలేకుండా నిరంతరం కంటికి రెప్పలా విద్యుత్‌ను సరఫరా చేయడంలో జాప్యం లేకుండా చర్యలు చేపడుతున్న విద్యుత్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఇటీవల రైతులకు విద్యుత్ సరఫరాచేసే ట్రాన్స్ ఫార్మర్లను టార్గెట్ చేస్తున్న దొంగలపై ప్రత్యేక నిఘాపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. చోరీలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యుత్ పోలీస్ అధికారుల ఇరువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ సరఫరాలో మృతి చెందిన యుద్ధవీరులకు, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ మాధవ్, డిఈ విజయ్, ఏడీఈ వేణుగోపాల్, నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్ఐ ఎస్‌కె. హమీద్, మండల విద్యుత్ అధికారి రాజ్‌కుమార్, లైన్‌మెన్ లు రాములు, జలంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పలు గ్రామాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.






## రాజీ మార్గమే రాజ మార్గం...

### - 8న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ

*జనగామ టౌన్, మార్చి4 (ప్రభాతవార్త) :*

ఈనెల 8న(శనివారము) జరిగే జాతీయ లోక్అదాలత్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి. రవీంద్ర శర్మ జిల్లాలోని కక్షి దారులకు తెలియజేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని కోర్ట్ లలో జాతీయ లోక్అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ పరిష్కరించుకునే / రాజీ చేసుకునే వేదిక ఈ లోక్అదాలత్ అన్నారు. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చునని, ఇరువర్గాలు గెలిచినట్లేనన్నారు.ఈ లోక్ అదాలత్‌ల ద్వారా సమయంతోపాటు డబ్బు వృధా కాకుండా ఉంటుందని, లోక్అదాలత్ తీర్పుతో ఇరుపక్షాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయన్నారు. ఈ జాతీయ లోక్అదాలత్‌లో రాజీకి వడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. కక్షి దారులకు ఆర్థిక స్తోమత లేని వారికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఉచితంగా న్యాయవాదిని తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కులాల వారికి, మహిళలకు ,చిల్డ్రన్స్ కు, మెంటల్లీ రిటైర్డ్ పర్సన్‌కు, ఫిజికల్లీ డిజేబుల్ పర్సన్స్‌కు, కర్మాగారంలో పనిచేస్తున్న వర్కర్లకు, నేరము మోపబడిన ఖైదీలకు, మూడు లక్షల ఆదాయం లోపల ఉన్న పేదవారికి ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులందరూ ఎక్కువ మొత్తంలో తమ కేసులను పరిష్కరించుకోవాలని,ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్ట్

*బచ్చన్నపేట, మార్చి4 (ప్రభాతవార్త) :*

గంజాయిని సేవిస్తున్న ముగ్గురు నిందితులు బచ్చన్నపేట పోలీసులకు మంగళవారం పట్టుబడ్డారు. ఎస్ఐ హమీద్ తెలిపిన వివరాల మేరకు... బచ్చన్నపేటకు చెందిన కొల్లూరు దుర్గాప్రసాద్, కొల్లూరు సంజీవ్ కుమార్, మాల్యాజిగిరికి చెందిన ముద్దంగుల ఆంజనేయుల అలియాస్ అంజితో కలిసి మంగళవారం బచ్చన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పోచన్నపేటకు వెళ్ళేదారిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందగా పోలీసులు అక్కడికి చేరుకుని వారిని పట్టుకున్నారు. ఈసందర్భంగా వారిని విచారించగా వారి వద్ద సుమారు రూ6వేల విలువ గల120 గ్రాముల ఎండుగంజాయి, తాగడానికి ఉపయోగించిన బంగు బాటిల్ లభించగా వాటిని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఏసీపీ పండరి చేతన్ నితిన్ గంజాయి సంబంధిత ఉత్పత్తులు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి జనగామ పోలీస్ డివిజన్‌ను గంజాయి రహిత డివిజన్‌గా చేయడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యం పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా తెలియచేశారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ అబ్బయ్య, ఎస్సై హమీద్, కానిస్టేబుల్ రాకేశ్, తిరుపతి, తిరుపతిరెడ్డి, వినయ్ లను అభినందించారు.



# రైతుకు ఇచ్చిన ఏఒక్క హామీ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చిన దాఖలాలు లేవని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ, వడ్ల బోనస్, రైతు బీమాపథకం, ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. గత రెండు నెలలుగా రైతులకు చెల్లించాల్సిన 438 కోట్ల వడ్ల బోనస్ ఎగవేతకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులు బోనస్ పైసలు అడుగుతున్నారని వడ్ల కొనుగోలు కేంద్రాలను బ్లాక్ మెయిల్ చేస్తూ, కౌలు రైతులకు విచారణ పేరు మీద కాలయాపన చేస్తున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన రెండో విడుత పంట నష్టపరిహారం 2630 మంది రైతులకు డబ్బుల చెల్లింపు జరగలేదన్నారు. రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ ఇంకా అసంపూర్తిగానే ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని రైతులు అల్లాడుతుంటే ఢిల్లీ యాత్ర చేస్తున్న ముఖ్యమంత్రి, రైతు బీమా కోసం ఎల్ఐసి ప్రీమియం చెల్లించని రేవంత్ సర్కార్. రూ.750 కోట్లకు పైగా బకాయిలు పెండింగ్ పెట్టిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి అసమర్ధ పాలన వల్ల ఇప్పటికే 476 మంది రైతులు మరణించారు. మరణించిన రైతులకు రైతు భీమా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. రాష్ట్రంలో దాదాపు 3వేల రైతు కుటుంబాలకు రైతు బీమా పరిహారం అందలేదన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రైతు మరణిస్తే ఆ కుటుంబం



రోడ్డున పడోద్దు అని కేసిఆర్ ప్రభుత్వం రూ.5లక్షల రైతు బీమా పరిహార పథకాన్ని ప్రవేశపెట్టి 40 లక్షల రైతులకు ప్రతీ సంవత్సరం ఆగస్టు నెలలో 1.450 ప్రీమియం చెల్లించేదన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచాన్నక సుమారు. రూ. 750 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టాడన్నారు. సకాలంలో ప్రీమియం చెల్లించనందు వలన రైతు బీమా మంజూరు ఆలస్యం అవుతుంది. దాదాపు 3వేలకు పైగా కుటుంబాలకు రైతు బీమా పరిహారం దక్కలేదన్నారు. ఒక వైపు కాంగ్రెస్ తెచ్చిన కరువులో జనాలు గోస పడుతుంటే కనీసం వారు చచ్చిపోయాక రైతు బీమా కూడా ఇవ్వట్లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామిని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష


నెక్కొండ, మార్చి 4, ప్రభాతవార్త



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ యం.మహేందర్ తెలిపారు. ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ప్రభాకర్ అనే వ్యక్తి వారి యొక్క వాహనాలను మధ్యం సేవించి నడుపుతూ రాగ వారిని చెక్ చేయగా అధిక మోతాదులో మధ్యం సేవించి ఉండటం వలనల అతనిని నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ కే.లక్ష్మీనారాయణ ముందు హాజరు పరచగా మూడు రోజుల సాధారాణ జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలకు అనుగుణంగా వాహనాలు నడుపడంతో పాటు మధ్యం సేవించి వామనాలను నడుపరాదని తెలిపారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్‌గా కీరునాయక్

నెక్కొండ, మార్చి 4, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్‌గా గుగులోతు కీరునాయక్ బాధ్యతలను మంగళవారం చేపట్టారు. అసిస్టెంట్ రిజిస్టార్, సంఘ సీఈవో మోడెం సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఉన్నత పాఠశాల నుండి ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థిని ఎంపిక

నల్లబెల్లి, మార్చి 4, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు జరిపే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కారిర్షిప్ పరీక్షలో నల్లబెల్లి ఉన్నత పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న ఉడుత నమ్రత ఎంపిక కావడం జరిగింది. విద్యార్థినికి సంవత్సరానికి 12వేల చొప్పున నాలుగు సంవత్సరాలను పాటు అందనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబి వసంత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ స్థాయిలలో జరిగే ప్రతిభాపాటలను పరీక్షలలో ప్రతి విద్యార్థి పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం పద్మజ, కుమారస్వామి, శ్రీధర్‌బాబు, సంతోష్‌కుమార్, ఉన్నాదేవి, గిన్నారపు బుచ్చన్న, శోభారాణి, జ్యోతి, హుము, శంకరయ్య, వసీమా, సుల్తానా, విద్యార్థినిని అభినందించారు.

## మాజీ కౌన్సిలర్ కుటుంబానికి గోగుల పరామర్శ

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త



పట్టణంలోని 23వ డివిజన్ కౌన్సిలర్ బాణాల ఇందిర భర్త బాణాల రాంబాబు అనారోగ్య ంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచర్‌రెడ్డి, బిజెవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్‌రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపురం అధ్యక్షులు రాదారపు అశోక్, బిజెపి నాయకులు తాళ్లపల్లి రాము, తౌటం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాను పట్టుకున్న పోలీసులు

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని మాదన్నపేట గ్రామ శివారు వాహన తనిఖీలు చేపట్టగా పర్షనాయక్‌తండాకు చెందిన బానోతు సమ్మయ్య అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సారాను రవాణా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకొని అతని ద్విచక్ర వాహనాన్ని, ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. కాగా ఖానాపురం మండలం అశోక్‌నగర్ మంగళవారం ఉదయం వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నాయక్‌తండాకు చెందిన బానోతు వీరన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని పది లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది లింగేశ్వర్, వాజిద్, సుందర్, స్వర్ణలత, నాగరాజు, దిలీప్, హైమద్, శివరాజు, రంజిత్‌లు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుత్తురు చెన్నమ్మ ఇటీవల మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని మంగళవారం బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో పార్లమెంట్ కో కన్వీనర్ రాంచందర్‌రెడ్డి, దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ నాయకులు అన్న లింగన్న, నూతనకంటి శ్రీనివాస్, రాజు, గూడూరు సందీప్, రాదారపు అశోక్, నీలం రఘుపతి, ముప్పారపు జగదీష్, మారం భాస్కర్, చిరంజీవి, యాదగిరి నవీన్, నరేష్, దయాకర్‌లు పాల్గొన్నారు. కాగా మండలంలోని బందపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి కుమారుడు మనోజ్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు మృతుడి కుటుంబాన్ని గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నారగాని రాజేశ్వర్‌రావు ఇటీవల మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట డిపోలో ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతులు

**-డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి**

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త



ప్రైవేటుకు దీటుగా ఆర్టీసి బస్సులు నడిపినప్పుడే సంస్థ మరింత లాభాల బాటలో ఉంటుంది కాబట్టి ప్రైవేటు వాహనాలతో పోటీపడుతూ ఆర్టీసిని ప్రజలు, ప్రయాణికులు ఆకర్షించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అది కేవలం కండక్టర్ డ్రైవర్ల చేతులలో ఉంటుందని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అన్నారు. మంగళవారం ఆర్టీసి ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతులలో ఉద్యోగులను ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణికులతో ప్రతి ఒక్క డ్రైవర్ కండక్టర్‌లు సత్సంబందాలు మెరుగుపరుచుకోవాలని వారిని స్నేహపూర్వకంగా మర్యాదపూర్వకంగా బస్సులోకి ఆహ్వానించాలని అన్నారు. బస్సులు ఎక్కే విధంగా ములుచుకుంటే సంస్థకు మంచి ఆదాయం వస్తుందని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాలపై సంస్థ ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, డిఐ తోటకూరి వెంకటేశ్వర్లు, సెఫ్టీ వార్డెన్ బండి బాబులతో పాటు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి

నల్లబెల్లి, మార్చి 4, ప్రభాతవార్త

విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలను కలిగి తమ భవిష్యత్‌ను చక్కగా మలుచుకోవాలని కారుణ్యజ్యోతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. మంగళవారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించగా సుమారు 38 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలలో తోటి విద్యార్థులకు విద్యాభోధన చేశారు. డీఈవోగా రితిక, ఎంఈవోగా మీనాక్షి, ప్రిన్సిపాల్‌గా లాస్య, వైస్ ప్రిన్సిపాల్‌గా రోహిత్, కరస్పాండెంట్‌గా ఇర్ఫాన్, ప్రిన్సిపాల్ ఉమారాణి, కరస్పాండెంట్ మరియాదాసు, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు సాంబమూర్తిలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# ఇంటర్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు, పరీక్షా హాళ్ల పరిస్థితులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ మరియు మార్గదర్శకాల అమలును పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3,615మంది విద్యార్థులు పరీక్ష వ్రాయుటకు జ 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమై మార్చి 25వ తేదీ వరకు జరుగానున్నాయని తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. జిల్లాలో 34 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు ఉండగా ప్రథమ సంవత్సరంలో 1,820, ద్వితీయ సంవత్సరంలో 1,795 మంది మొత్తం 3,615 మంది హాజరవుతున్నారని తెలిపారు. 220 మంది ఇన్విజిలేటర్లు, 16 మంది సీఎస్, డీఓలు, మాస్ కాపియింగ్, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసేందుకు ప్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించామని పేర్కొన్నారు. ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఉదయం, మధ్యాహ్న సమయాలలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యం 8008878060 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, విద్యార్థులకు కావాల్సిన సమాచారం కొరకు ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఏలాంటి సమస్యలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచిస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, సెల్ ఫోన్స్, వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు వత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాయాలని బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం డిగ్రీ, జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రం ఏర్పాటు సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గని కార్మికులకు గ్రీష్మకాల జాగ్రత్తలపై అవగాహన

*కోల్ బెల్ట్, మార్చి 04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ప్రాంతంలోని కెటికే ఫైవ్ ఇన్‌క్లైన్ గనిలో ఉద్యోగులు, కార్మికుల కోసం వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ శ్రీ హరి ప్రసాద్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, తీవ్ర గ్రీష్మకాల వేడిమి కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని, హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధిక నీరు తాగడం, శారీరక ఒత్తిడిని తగ్గించుకోవడం, తేలికపాటి వస్త్రధారణ పాటించడం వంటి సూచనలు అందించారు. డాక్టర్ హరి ప్రసాద్ బాబు సూచించిన ఆరోగ్య చిట్కాలను పాటిస్తూ, వేసవి సమస్యలను ఎదుర్కోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్ హుస్సైన్, సేఫ్టీ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర్ రావు , వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, పలు శాఖలకు చెందిన అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

*చిట్యాల, మార్చి 4 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించి , ఆకట్టుకున్నారు. విద్యార్థుల వేషధారణలతో పాఠశాల వాతావరణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రధానోపాధ్యాయులుగా పుల్ల హర్షవర్ధన్, ఎంఈఓ గా వెల్దండి సహస్ర, డిఇఓగా మొగుళ్ళ సాయి చరణ్, వ్యవహరించారు. పరిశీలకులుగా ఉపాధ్యాయులు తుపాకుల వందన, గడ్డం శంకర్, కూచినపల్లి శ్రీనివాస్ లు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుసరించి, ఎన్నో మేలుకోలతో పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పోరేపాక రఘుపతి, ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠ్యాంశాలను బోధించి, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, సరళాదేవి, బొమ్మ రాజమౌళి, విజయలక్ష్మి, ఉస్మాన్ అలీ, సుజాత, బుజ్జమ్మ, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువజన పర్తియాత్ర విజయవంతం చేయండి

*టేకుమట్ల మార్చి 04 ప్రభాతవార్త:*

పుట్టపర్తిని కేంద్రంగా చేసుకుని ప్రపంచ మానవాళికి ఆధ్యాత్మిక ప్రబోధను, మహోన్నత సేవలను అందించిన పుణ్యమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు నడయాడిన నేల పుట్టపర్తి పుణ్యక్షేత్రంలో తెలంగాణ యువత యావత్తు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య దర్శనం చేసుకోవాలనే ఉద్దేశంతో పరమ పావనమైన శ్రీరామ నవమి పర్వదిన సమయాన శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5,6,7, తేదీలలో పవిత్ర పుట్టపర్తి యాత్రఖీ చేస్తున్నామని సత్యసాయి సేవా సంస్థల భూపాలపల్లి జిల్లా యువజన సమన్వయకర్త జు.రవితేజ తెలిపారు.ఈ సందర్భంగా పుట్టపర్తి యాత్రకు సంబంధించిన పోస్టర్ ను టేకుమట్ల హనుమాన్ ఆలయంలో ఆవిష్కరించారు. పర్తీయాత్రలో పాల్గొనాలనుకునే యువతీ యువకులు 8688228194,9948863967 నంబర్లకు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, సమితి యూత్ కో ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, రాజేశ్వర రావు, ప్రశాంత్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## లైన్మెన్ దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం

*భూపాలపల్లి, మార్చి 04, ప్రభాత వార్త*



లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భూపాలపల్లి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉద్యోగులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ ఇంజనీర్ పాపి రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) వెంకటేశం , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి. నాగరాజు హాజరయ్యారు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆర్టిజన్, జూనియర్ లైన్మెన్ , అసిస్టెంట్ లైన్మెన్, లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్మెన్, ఫోర్ మెన్లలు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

*దంతాలపల్లి, మార్చి 4 ప్రభాతవార్త*

స్థానిక మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నందు దాట్ల గ్రామానికి చెందిన దొనికేనా సుభద్ర వయసు 70 సంవత్సరాలు తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం దంతాలపల్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో సోమవారం రోజు సాయంత్రం ఏడు గంటల సమయంలో రోడ్డు క్రాస్ చేస్తూ బస్టాండ్ కు వచ్చే క్రమంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్లే తిశి16 గిని 3344 నెంబరు గల లారీ డ్రైవర్ అయినా షేక్ మహమ్మద్ జలానా, కోయిలగూడెం, వెస్ట్ గోదావరి, ఆంధ్ర ప్రదేశ్ చెందిన లారీ డ్రైవర్ అతి వేగంతో అజాగ్రత్త రావడం వలన తోలుకుంటూ వచ్చి, సుభద్ర కు టక్కరి ఇవ్వగా, ఆమెకు తలకు దెబ్బ తగలడంతో ఆమెను హనుమకొండ అజారా హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ ఆమె రాత్రి 10 గంటలకు సమయంలో చనిపోయినది. మృతురాలి కొడుకు దోనికేనా నగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు. చేసినట్లు ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు

## భూ సేకరణ పనుల పురోగతిపై పరిశీలన

*కోల్ బెల్ట్, మార్చి 04, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి గడ్డి గాని పల్లి కొండంపల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద చేపట్టిన పనుల పురోగతిని మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి రవి పరిశీలించారు. భూసేకరణ పనులను పూర్తి చేసి భూనిర్వాసితులకు అన్ని వసలతో కూడిన పునరావాస కేంద్రాలను త్వరలో అప్పగించుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, డిజిఎంసి విల్ రవికుమార్ డిజిఎం అరుణ్ ప్రసాద్ ,ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ పాల్గొన్నారు.

## భూ,నీటి సంరక్షణ యాజమాన్యం పై ముగిసిన శిక్షణ

*గణపురం మార్చి 04 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండు రోజులపాటు నిర్వహించిన భూ,నీటి సంరక్షణ యాజమాన్యం పై నిర్వహించిన శిక్షణ మంగళవారం ముగిసింది. భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ వాలంటరీ హిమాయత్ సాగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు భూమి నీటి సంరక్షణ యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం 3, 4 తేదీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, రఘునందన్ పాలంతరి సహాయ వ్యవసాయ సంచాలకులు కేసునేత వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు రమేష్ వ్యవసాయ అధికారి ఐలయ్యలు పాల్గొన్నారు.

# భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

<u>మహబూబాబాద్ టౌన్,మార్చి4,ప్రభాతవార్త:</u> రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ నుండి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడారన్నారు. గత అనేక సంవత్సరాల నుండి పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేశారన్నారు. జిల్లా ప్రజలందరు భరత్‌చందర్‌రెడ్డికి



ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట 26వ వార్డు అధ్యక్షుడు బండి వెంకన్న, సురేష్, బట్టు దేవ్‌సింగ్, భూక్య శ్రీను, వీరన్న, వెంకన్న, మహిళా నాయకురాళ్లు మాధవి, రాపాక పద్మ, శోభ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



## ఇంటర్మీడియెట్ పరీక్ష నిర్వహణలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### -పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

<u>మహబూబాబాద్ టౌన్,మార్చి4,ప్రభాతవార్త:</u>




నేటి నుండి జరిగే ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను అనుమతించడంలేదని, రవాణా సమస్యలతో కొన్నిసార్లు పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా చేరుకుంటారని కనీసం 15నిమిషాల సడలింపు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలు, రవాణాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. నవీన్, వినేష్, రెడ్డి, ప్రేమ్, సందీప్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -జిల్లా విద్యాధికారి మధార్‌గౌడ్

<u>మహబూబాబాద్ రూరల్,మార్చి4,ప్రభాతవార్త:</u> మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీయెడిట్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి మదార్‌గౌడ్ అన్నారు. మంగళవారం పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 20పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 9317మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఈ పరీక్షల్లో 20మంది చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, 20మంది డిపార్ట్‌మెంట్ అధికారులు తదితర సిబ్బందితో కలసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులందరు సకాలంలో గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు బోర్డు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని దాంతోనే పరీక్షకు హాజరుకావోచ్చన్నారు. ఎలాంటి సందేహాలున్నా టోల్ ఫ్రీ నెంబర్ 9240205555ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పింగలి శ్రీపాల్‌రెడ్డి విజయోత్సవ సంబరాలు

<u>బయ్యారం,మార్చి4,ప్రభాతవార్త:</u>



నల్గొండ- ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానంలో పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థి పింగలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాదించినందున మంగళవారం బయ్యారం మండలకేంద్రంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. గత నాలుగు నెలలుగా ప్రతి ఉపాధ్యాయుడు అలుపెరుగని శ్రమకు అకుంటిత దీక్షతో ప్రచారం చేసి శ్రీపాల్‌రెడ్డి సాదించిన జీవోలను హామీలను ఉపాధ్యాయులకు తెలియపరిచి ఆయన గెలుపులో ప్రత్యక్ష కారకులైన వారు ఉపాధ్యాయులు అన్నారు. ప్రభుత్వం రావాల్సిన పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు అంశాలతో పాటు మెరుగైన పిఆర్సి ఇప్పించడంలో శ్రీపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతారని ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. మోహన్‌నాయక్, రామారావు, గాయత్రి, సుధాకర్, శ్రీనివాస్, రవి, సునిత, పల్లవి, శ్రీలత, వనజ పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### -తొర్రూరు ఆర్డీవో గణేష్

<u>మరిపెడ,మార్చి4,ప్రభాతవార్త:</u>



ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థిని విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తొర్రూరు ఆర్డీవో జి.గణేష్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని మోడల్ స్కూల్, మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీయెడిట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని మిడ్ డే మిల్స్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కొరకు నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఎలాంటి మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడకుండా స్వచ్ఛందంగా పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులు కావాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. వారి వెంట చిన్నగూడూరు తహశీల్దారు మహబూబ్‌అలీ, మరిపెడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్, ఆయా కళాశాలల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## వేటకు వెళ్లిన కురవి వీరభద్రుడు

<u>కురవి,మార్చి4,ప్రభాతవార్త:</u> భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి పారువేట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని



పట్టువస్త్రాలతో అలంకరించారు. స్వామివారిని అశ్వవాహనంపై గ్రామ పురవీదుల గుండా ఊరేగిస్తూ గ్రామ శివారులో భక్తుల సందర్శనార్థం ఉంచగా భక్తులు స్వామివారికి మంగళహారతులు అర్పించారు. స్వామివారితో పాటు ప్రజలు, భక్తులు తమ వాహనాలను అందంగా అలంకరించుకొని బండ్లు తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి యెటా రుద్రారపు వంశీయులు చేయించిన బండికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈవో సత్యనారాయణ, చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, విగ్నేష్, శ్రీనివాసులు, అభిలాష్, విజయ్, పుణ్యమూర్తి, తేజవర్మ, ఆలయ సిబ్బంది జగన్, రవి, జితేందర్, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, జనార్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేసిన పోలీసులు

<u>బయ్యారం,మార్చి4,ప్రభాతవార్త:</u>



బయ్యారం మండల కేంద్రంలో గార్ల-బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ పాపారావు ఆధ్వర్యం లో మంగళవారం వాహన తనిఖీ లు నిర్వహించారు. వాహన పత్రాలను పరిశీలించారు. ఈ వాహన తనిఖీల్లో నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు, హెల్మెట్‌లేని వారికి, త్రిబుల్‌రైడింగ్ చేసిన వారు సుమారు 35మందికి జరిమానా విదించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ సారంగపాణి, విజయ్, శ్రీను, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## యు విన్ పోర్టల్‌పై శిక్షణ

### -జిల్లా వైద్యాదికారి డాక్టర్ మురళీధర్

<u>మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి4,ప్రభాతవార్త:</u>



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఐఎంఏ హాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యు విన్ యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ గర్భధారణ ఫలితం, నవజాత శిశువుల నమోదు, జనన మోతాదు టీకా, డెలివరీ పాయింట్ వద్ద పిల్లలకు తదుపరి టీకాలు వేయడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాలు రెండింటిలోనూ యూ విన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. యు విన్ పోర్టల్‌ను బలోపేతం చేయడానికై జిల్లాలో 22ప్రైవేట్ ఆసుపత్రులు డెలివరీలు నిర్వహిస్తున్నారన్నారు. దీనికై పిహెచ్‌సిలు, జిజిహెచ్, సిహెచ్‌సి, 22ప్రైవేట్ ఆసుపత్రిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటి మాస్‌మీడియా అధికారి ప్రసాద్, కెవి రాజు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిడిఎం సౌమిత్, డిఈవో శ్రీనివాస్, ఉమాకర్‌లు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన అధికారులు

<u>మహబూబాబాద్ టౌన్,మార్చి4,ప్రభాతవార్త:</u>



నేటి నుండి జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో చర్చించి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువుల అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో సెక్షన్ 163, బిఎన్ఎస్ఎస్ 2023అమలులు ఉంటుందని, సమీపంలో ఉన్న జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. పలు పరీక్ష కేంద్రాల్లోని గదులను పరిశీలించి విద్యార్థులకు మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. వారి వెంట అధికారులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

<u>మహబూబాబాద్ రూరల్,మార్చి4,ప్రభాతవార్త:</u> మండలంలోని పర్వతగిరి పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు మందుల శ్రీరాములు మాట్లాడుతూ విద్యతో పాటుగా సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి చెందుతాడని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సృజనాత్మకత పెంపొందుతుందన్నారు. స్వయం పరిపాలనలో ప్రధానోపాద్యాయులుగా వి.సంధ్య, డిఈవోగా రాజ్‌కుమార్, డిప్యూటి డివోగా సౌమ్య, ఎంఈవోగా వైశాలిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రవి, రవికుమార్, ప్రేమ్‌కుమార్, ఉమారాణి, జైకృష్ణ, పిడి శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీలత పాల్గొన్నారు.



# వివిధ శాఖల అధికారులతో సమావేశం : తహశీల్దార్ రాజు

నెల్లికుదురు,మార్చి 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్,నీటి పారుదల,విద్యుత్,పోలీస్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు స్దానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ...రానున్న రంజాన్ పండుగను పురష్కరించుకుని మసీదు పరిసర ప్రదేశాల్లో పరిశుభ్రతతోపాటు శానిటలైజేషన్ చేయించాలని,ఉదయం 6 నుండి రాత్రి 8గంటల వరకు విద్యుత్ సరఫరాలో ఏలాంటి అంతరాయం లేకుండా చూడాలని,రైతుల పంటలకు కాలువల ద్వార నీరు అందించేలా క్లస్టర్ల వారిగా ఏఈఓలతో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి సాగునీటి సరఫరాకై ప్రత్యేక చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు.ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను పరిశీలనలు త్వరితగతిన పూర్తి చేసె విదంగా అధికారులు చొరువ తీసుకొవాలని పలు సూచనలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజు,ఎంపిఓ పద్మ,ఎస్సై రమేష్‌బాబు,విద్యుత్ ఏఈ సిందు,ఏఓ యాస్మిన్,నీటి పారుదల ఏఈ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయంతో విజయోత్సవాలు

నరసింహుల పేట,ప్రభాతవార్త

ఖమ్మం వరంగల్ నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి అఖండ విజయం సాధించడంతో మండల పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో స్ధానిక అంబేద్కర్ సెంటర్లో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి బాణా సంచాలు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పిఆర్టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం శ్రీపాల్ రెడ్డి ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ రాష్ట్ర జిల్లా బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి నిరంజన్ రెడ్డి భూక్య నగేష్ మోహన్ రెడ్డి వీరేందర్ కర్ణాకర్ రెడ్డి యాకసైలు రాజు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నెల్లికుదురు ప్రభాతవార్త



నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఎం రిషి, ఎంఈఓ గా పి.మధుకర్ మిగతా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లంకి సంజీవ, కొండ సుధాకర్ భోగనవత,కొండోజు మదనాచారి, ఆప్ చైర్మన్ టి. రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నిధులు

నరసింహుల పేట,ప్రభాతవార్త

మండల కేంద్రంలో తిరుపతమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నరసింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామానికి చెందిన కోరిపల్లి శ్రీధర్ రెడ్డి దంపతులు స్వాతి నర్సింహులపేట గ్రామానికి చెందిన పోలేపల్లి బక్కి రెడ్డి సాకారంతో సహకారంతో భక్తులకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా 40 వేల రూపాయల సొంత ఖర్చులతో ఆలయానికి త్రాగునీరు పరిష్కారం కోసం మంగళవారం పైపులిన్ నిర్మాణం పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎనగండ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో ఉండే సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి

**డి ఎల్ పి ఓ ఆర్ పుల్లారావు**

నరసింహుల పేట,ప్రభాతవార్త



గ్రామాల్లో ఉండే సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని డి ఎల్ పి ఓ పుల్లారావు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు మంగళవారం మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రతను సైడ్ డ్రైనేజీలను త్రాగునీటి సమస్యలను తండావాసులు అడిగి తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తండాలలో ప్రజల నుండి వచ్చే సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి త్రాగునీరు ఇబ్బంది తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ కారోబార్ రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## కృత్యాధార బోధన ద్వారానే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు

**-ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రు**

మరిపెడ,మార్చి 4,ప్రభాతవార్త:



విద్యార్థిని విద్యార్థులకు కృత్యధార బోధన ద్వారానే విద్యాభ్యాసం సులభంగా అర్ధమవుతుందని సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు రామచంద్రు అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలసి కృత్యాధారణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్యాల ద్వారా బోదిస్తే విద్యార్థులు ఆసక్తికరంగా విద్యను అభ్యసిస్తారన్నారు. ఖర్చులేకుండా ప్రకృతిలో దొరికే వనరులను ఉపయోగించుకొని బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు అర్జున్‌నాయక్, సునిల్‌కుమార్, మహేష్ గౌడ్, మంగిలాల్, వెంకటేశ్వరరావు, నర్సింహ, విజయ్‌కుమార్, రేణుక, కవిత, ఝాన్సీ, రాంమూర్తి, జానకీరామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా చిర్ర జన్మధిన వేడుక

నెల్లికుదురు,మార్చి 4, ప్రభాతవార్త



బిఆర్ఎస్వీ మహాబాద్ డివిజన్ అధ్యక్షులు,మండలంలోని బ్రహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ జన్మధిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ యువజన నాయకులు కొమ్మినేని సంధీప్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకులు,కార్యకర్తల మద్య జన్మధిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించగా,పలువురు అభిమానులు,నాయకులు,కార్యకర్తలు జన్మధినంను పురష్కరించుకుని పుష్పగుచ్చాలను అందచేయడంతోపాటు,శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు వెంకట్‌రెడ్డి,రైతు బంధు మాజీ జిల్లా,మండల కోఆర్డీనేటర్లు భూక్య బాలాజీ నాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,మంద అశోక్,వీరన్న,బొల్లు మురళి,కారెం ప్రశాంత్,ఎచ్ అశ్వీన్,గణేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పరీక్ష సామాగ్రి పంపిణి

చిన్నగూడూరు,మార్చి 4,ప్రభాతవార్త



డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి, జయ్యారం, చిన్నగూడూరు ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా మహిళా పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్‌చేయించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మార బోయిన వెంకటేశ్వర్లు, బిక్కునాయక్, సుదగాని నగేష్, కిరణ్, గంధసిరి ఉపేందర్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తితో స్త్రీ పురుష సమానత్వం పై ఉద్యమించాలి

నరసింహుల పేట,ప్రభాతవార్త



పోరాట స్ఫూర్తితో స్త్రీ పురుష సమానత్వంపై ఉద్యమిం చాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ మండల కార్యదర్శి కామ్రేడ్ చిర్రా యాకమ్మ అన్నారు మంగళ వారం మండలంలోని అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పడిమడుగుడం గ్రామంలో ర్యాలీ సభ నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో మహిళలకు సాధించుకోవడం జరిగింది కానీ నేడు మహిళలను వంటింటి గృహనిగా ఆట బొమ్మల వస్తువులగా మార్చేసి పురుష అహంకారంతో పరిమితి చేయాలని పురుషాధిపత్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నేడు జరుగుతున్న విద్యాసంపై నాటి పోరాట స్ఫూర్తితో స్త్రీ పురుష సమానత్వం పై ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు భద్రమ్మ ముత్తమ్మ ఉపేంద్ర రాములమ్మ ఎల్లమ్మ సుశీల రామ తార సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### గూడూరు సెంటర్ నుండి 448 మంది

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈ సెంటర్‌లో స్థానిక కళాశాల విద్యార్థులతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల



గురుకుల కళాశాల, దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల, కొత్తగూడ మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల కళాశాలలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు మొత్తం 448 మంది వార్షిక పరీక్షలకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన విధంగా ఈనెల 5 నుండి 20 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల్లో అత్యధికంగా ప్రథమ సంవత్సరం 234 మంది, ద్వితీయ సంవత్సరం 214 మంది ఉన్నట్లు సెంటర్ సూపరిండెంట్‌గా వ్యవహరించనున్న కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు తెలిపారు. పరీక్షల నిర్వహణ పకడ్బందిగా చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, విద్యార్థులు నిర్థేశిత సమయానికి పావుగంట ముందే సెంటర్‌కు చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. సమయం దాటిన తర్వాత 5 నిమిషాల వరకు మాత్రమే విద్యార్థులను లోనికి అనుమతిస్తామని, ఆ తర్వాత పరీక్ష రాసే అవకాశం ఉండదని స్పష్టం చేసారు. ప్రతి నిత్యం పది మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారని, డిపార్ట్‌మెంటల్ అధికారిగా క్త్తొగూడ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కీర్తి సత్యనారాయణను నియమించారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆదుర్దాకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సిసి కెమెరాల నిఘాలో ఈ పరీక్షల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా పరీక్షా హాల్స్‌లో మంగళవారమే సిటింగ్ అరెంజ్‌మెంట్స్ పూర్తి చేసి హాల్‌టికెట్ నంబర్లు వేసి సిద్ధంగా ఉంచారు.

## గూడూరులో మళ్లీ ఎన్‌హెచ్ పనులు

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

గూడూరులో ఇంతకాలంగా నిలిచిపోయిన కొన్ని హైవేరోడ్డు పనులు మళ్లీ ప్రారంభించారు. అప్పుడొక పని...అప్పుడొక పని అన్నట్లుగా నాలుగేళ్లుగా కొనసాగుతున్న హైవే పనులకు కాంట్రాక్టర్లు మారోమారు తెరలేపారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా పట్టణ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు మొదలు పెట్టారు. ఎన్‌హెచ్ పనుల్లో భాగంగా తొలుత సైడ్ డ్రెయిన్స్ నిర్మించి ఆ తర్వాత బిటి పనులు చేసారు. బిటి రోడ్డుకు సైడ్‌డ్రెయిన్స్‌కు మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని కూడా సిసి చేయాల్సి ఉండగా ఇంతకాలం ఆ దిశగా పనులు చేపట్టలేదు. ఆ తర్వాత గూడూరు వరకు పనులు నిలిచిపోగా ఇటీవలే బస్టాండ్ సెంటర్‌లో పట్టణంలోకి వెళ్లే రహదారిని బిటి వేసి వెడల్పు చేసారు. మళ్లీ ఇప్పుడు ఇరువైపులా కారిడార్ల నిర్మాణాలకు పనులు ప్రారంభించారు. అటు మహబూబాబాద్ రోడ్డులోని తహసిల్ కార్యాలయం నుండి, ఇటు నర్సంపేట రోడ్డులోని పెట్రోల్‌బంక్ వరకు మొత్తం సుమారు కిలోమీటరు మేర ఇరువైపులా రోడ్డు తవ్వే పనులను రెండు రోజులుగా చేపడుతున్నారు. సిసి వేయడానికి ప్రభుత్వ ఆమోదం రానందున దాని స్థానంలో ఇరువైపులా పార్కింగ్ టైల్స్ లాంటి బిళ్లలు వేసేందుకు రోడ్డు భాగాన్ని సిద్ధం చేస్తున్నట్లు కాంట్రాక్ట్ కంపెనీకి చెందిన ఉద్యోగి ఒకరు తెలిపారు. కారిడార్ ఫెయిర్ బ్లాక్‌గా చెప్పే ఈ నిర్మాణం తర్వాత పాదచారులకు ఇది ఫుట్‌పాత్‌గా కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంతకాలంగా రోడ్డు పనులు పెండింగ్ ఉండడంతో ఇరువైపులా ఉన్న దుకాణదారులు, నివాసగృహాల వారు తమ అవసరాలకు సంబంధించి తాత్కాలికంగా రోడ్డు ఆక్రమణను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు తవ్వకం పనులు ప్రారంభం కావడంతో సదరు స్థలాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## తునికాకు టెండర్లలో జాప్యం విడనాడాలి

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

ఈ సంవత్సరం తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం విడనాడాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని అయిలయ్య డిమాండ్ చేసారు. ఆ పార్టీ ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించిన ర్యాలీ, సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. టెండర్లు పిలవడంలో




జరుగుతున్న జాప్యం కారణంగా తునికాకు కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదముందన్నారు. వెంటనే టెండర్లను పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రెండవ పంటగా భావించే తునికాకు సేకరణ ద్వారా ప్రతి సంవత్సరం ఉపాధి పొందుతున్న కుటుంబాలకు నష్టం కలగకుండా చూడాలని కోరారు. ప్రతి 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని, అన్ని కూలీ పనులకు పాత రేట్ల మీద 30శాతం అదనంగా చెల్లించాలని, ఆకుసేకరణ సమయంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసారు. పెండింగ్ బోనస్‌ను వెంటనే చెల్లించాలన్నారు. ర్యాలీ అనంతరం స్థానిక ఎఫ్‌ఆర్‌ఓ సురేష్‌కు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకుడు గజ్జి లింగన్నతో పాటు ఎన్డీ రాష్ట్ర, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, గుజ్జు దేవేందర్, కొట్టెం అచ్చన్న, వజ్జన్న, వెంకన్న, రజిత, సమ్మయ్య, నర్సయ్య, వెంకన్న, వీరస్వామి, పాపయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

## మండలస్థాయి సమాజిక తనిఖీ ప్రారంభం

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి మండలస్థాయి సామాజిక తనిఖీ కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభమైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఓపెన్ ఫోరం కాకుండా మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో ఈ కార్యక్రమం (ఇన్‌హౌజ్) ప్రారంభించారు. మండలంలోని 39 గ్రామపంచాయతిలి పరిధిలో 2023 ఎప్రిల్ మాసం నుండి 2024 మార్చి మాసాంతం వరకు రూ.19 కోట్లు ఇజిఎస్ నిధులు వెచ్చించి చేపట్టిన పనుల మీద 15వ సామాజిక తనిఖీ చేపట్టారు. ఈమేరకు గత నెల 23 నుండి గ్రామాల వారీగా తనిఖీలు, గ్రామసభలు



నిర్వహించగా చివరగా ఓపెన్ ఫోరం మంగళవారం నిర్వహించేందుకు ముందుగా ప్రకటించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున దానిని ఇన్ హౌజ్ ఫోరంగా నిర్వహిస్తున్నారు. డిఆర్‌డిఓ మధుసుధన్‌రాజు సమక్షంలో ఈ తనిఖీ ప్రక్రియ ప్రారంభం కాగా ఆయనకు జిల్లా కేంద్రంలో అధికారిక సమావేశం ఉండడంతో మధ్యలో ఆపివేసారు. అప్పటికే 30 గ్రామపంచాయతీల సమీక్ష పూర్తయింది. మిగిలిన పంచాయతీల తనిఖీ ప్రక్రియను బుధవారం కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సామాజిక తనిఖీలో అంబుడ్స్ పర్సన్ ఆడెం, ఎపిఇ బండి మన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ వీరస్వామి, ఎపిఓ బన్సీలాల్, డిఆర్‌పిలు, సిఆర్‌పిలు, టిఎలు, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.

## జాతీయ రోయింగ్ పోటీలకు హేమంత్

*కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త*

రోయింగ్ సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నల్లగొండ హేమంత్ ఎంపికైనట్లు జెఎన్టీయు పిడి డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈనెల 4 నుండి 8 వరకు ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. హేమంత్ గతంలో తెలంగాణ రాష్ట్ర పక్షాన పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. హేమంత్ ఎంపిక పట్ల జెఎన్టీయు ప్రొఫెసర్ ఎన్‌ఎస్‌దిలీప్, ఇండియన్ కోచ్ ఇస్మాయిల్‌బేగ్, లయోలా కాలేజి పిడి సందీప్‌రెడ్డిలతో పాటు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.




## విద్యుత్ సమస్యలపై పొలంబాట

*కొత్తగూడ, మార్చి 4, ప్రభాత వార్త*

రైతులకు మెరుగైన , ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం విద్యుత్ అధికారుల పొలం బాట అని మహబూబాబాద్ సర్కిల్ ఎస్ ఇ జె .నరేష్ అన్నారు. మంగళవారం కొత్తగూడ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 185 పొలంబాట



కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఇందులో 1565 వంగిన స్థంబాలు, 2522 లూజ్ లైన్లు , 2685 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని తద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం చేపట్టి చైతన్య పరుస్తున్నామని తెలిపారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న123 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు . ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 121 డబల్ ఫీడింగ్ ,110 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను మార్చామని తెలిపారు . హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో పొడవైన స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. రైతులకు ఉత్తమ సేవలు అందించడానికి తామంతా పనిచేస్తున్నామన్నారు.

## డి టి ఎఫ్ నూతన కమిటీ ఎన్ని క

*గంగారం, మార్చి 4, ప్రభాతవా ర్త*

డిటిఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం మండలంలోని రేపల్లెవాడ జిపిఎస్ లో జరిగింది. అధ్యక్షుడు గా మూడిగ రాంచెందర్, ప్రధాన కార్యదర్శి గా మోకాళ్ళ సమ్మయ్యలను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా నాగేశ్వర్, కార్యదర్శులుగా శ్రీనివాస్, రజిత, సుధాకర్, జిల్లా కౌన్సిలర్లుగా నర్సింహారావు, సుజాత, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా రమేష్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రాంచెందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు సంఘం ద్వారా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్, సారంగపాణి, లక్ష్మయ్య, కొత్తగూడ ఉపధ్యక్షుడు సుధాకర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం, కొడవటంచలో ఈ నెల 9 నుండి 26వ తేది వరకు జరుగను న్నబ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై రెవెన్యూ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూఎస్, సింగరేణి, ఆర్ అండ్ బి, సమాచార, దేవాదాయ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయములో ప్రత్యేక విధులు నిర్వహణకు గ్రామ సిబ్బందిని డిప్యూట్ చేసి, పారిశుద్యం, పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ చేయడంతో పాటు పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో సెంట్రల్ లైటింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో దుమ్ము లేవకుండా భక్తుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు ద్వారా నీళ్ల చల్లే పనులు చేపట్టాకని తెలిపారు. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల సౌకర్యార్థం గ్రామంలోని అన్ని రహదారుల్లో వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే చెరువు వైపు, పార్కింగ్ స్థలాలు, భక్తుల వుండే జాతర స్థలాలలో తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే కొడవటంచ బైపాస్, రేపాక కొడవటంచ రోడ్ మరియు గూడప్పల్లికొడవటంచ దారులలో అడ్డంగా ఉన్న పొదలు ముళ్ళ పొదలు తొలగించి, మొరం పోసి గుంతలు పూడ్చు పనులు పూర్తి చేయాలని సూచించారు. తాత్కాలిక బస్టాండ్ మరియు భక్తుల వాహన పార్కింగ్ స్థలాలను గుర్తించి భక్తులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయ ఆవరణలో 0 6 బోర్లు ఉన్నాయని, ఇందులో 4 మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా 2 బోర్లు మరమ్మతులు నిర్వహించి అందుబాటులో కి తేవాలని తెలిపారు. జాతర రోజులలో మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయాలని, నీళ్ల ట్యాంకుల దగ్గర భక్తుల వాడిన నీరు భూమిలో ఇంకు పోయేందుకు ఇంకుడుగుంతలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మహిళలు సౌకర్యార్థం స్నాన ఘట్టాలు వద్ద బట్టలు మార్చుకొనే గదులు మరియు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర సమయములో ప్రత్యేక విధులు నిర్వహించుటకు రెవెన్యూ సిబ్బందిని డిప్యూట్ చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని అనుసరించి తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ స్వామివారి దర్శనం నిమిత్తం క్యూలైన్ వద్ద వీఐపీలు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించుట, కళ్యాణం జరుగు రోజు తేది: 10032025, బండ్లు తిరుగు రోజు 14032025 (బోనములు, పెద్ద రథం, ఎడ్ల బండ్లు, ప్రభ బండ్లు, ఇతర వాహనాలు తిరుగు) సమయంలో మరియు గజవాహనముల సమయంలో ప్రశాంతంగా జరుగుటకు తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పర్యవేక్షించుటకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా ఎటువంటి ఆటంకం కలగకుండా 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో ఉండు ప్రదేశాలలో లైటింగ్ కొరకు అవసరం ఉన్నచోట క్రొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.



బ్రహ్మోత్సవాల రోజులలో భక్తుల సౌకర్యార్థం అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, వైద్య సిబ్బంది 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండే విధముగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాటర్ ట్యాంకులు, త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 108 అంబులెన్సలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూపాలపల్లి డిపోతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తుల సౌకర్యార్థం నిరంతరం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం కు సూచించారు. గర్మిల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, చల్లగరిగ మీదగా కొడవటంచ దేవాలయమునకు వచ్చు విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి నుండి పరకాల వెళ్లే బస్సులు భాగిర్తిపేట మీదగా కొడవటంచ ఆలయం వరకు, రేగొండ నుండి పరకాలకు వెళ్ళే విధంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సింగరేణి కాలరీస్ నుండి స్కాట్స్ సిబ్బంది క్యూలైన్ మెయింటెనెన్స్, భక్తులకు త్రాగునీరు సరఫరా చేయు సేవలు అందించాలని అన్నారు. కొడవటంచ గ్రామానికి వచ్చు దారిలో కొడవటంచ బైపాస్, రేపాక, చల్లగరిగ మరియు గూడప్పల్లి రహదారిలో పిచ్చి చెట్లు, ముళ్ళ కంపలు తొలగించి గుంతలు పూడ్చాలని తెలిపారు. బాగార్తిపేట నుండి కొడవటంచ దేవాలయమునకు వచ్చు రోడ్డుకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణములో భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీవో రవి, డిఎస్పీ సంపత్ రావు, ఈఈ మహేష్, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి 4,ప్రభాతవార్త:*



నేటి నుండి జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధంచేసినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలసి పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 20పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 9317మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఈ పరీక్షల్లో 20మంది చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, 20మంది డిపార్ట్‌మెంట్ అధికారులు తదితర సిబ్బందితో కలసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం స్థానిక మోడల్‌స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్ లను పరిశీలించామన్నారు. క్లాస్‌రూమ్స్, పరిసరాలను, కాంపౌండ్‌వాల్, టాయిలెట్స్, ల్యాబ్స్ తదితర గదులను తనిఖి చేసి పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబందిత సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, ఆర్డివో కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిఈవో రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని టెన్త్ విద్యార్థి ఆత్మహత్య.

*చిట్యాల, మార్చి 4 ప్రభాతవార్త :*



మండలంలో జూకల్ గ్రామానికి చెందిన శ్రీరామ్ నాని ( 16) అనే పదవ తరగతి విద్యార్థి ఉడివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన శ్రీరామ్ రమ్య లక్ష్మయ్య దంపతుల కుమారుడు నాని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా నాని మృతికి కారణాలు తెలియ రాలేదు.

# ఇంటర్ పరీక్ష నిర్వహణకు పటిష్ఠ భద్రత

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలునేటి నుండి ఈ నెల 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్



సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ సమీపంలో ప్రజలు గుమిగూడ వద్దని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని ఎస్పి పేర్కొన్నారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికై జిల్లా పోలీస్‌శాఖ కృషి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి 4,ప్రభాతవార్త:*



పోలీస్‌శాఖ సిబ్బంది సమస్యల పరిష్కారానికై జిల్లా పోలీస్‌శాఖ ఎల్లప్పుడు కృషిచేస్తుందని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. పోలీస్ వృత్తి నిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందుంటామని వివరించారు. వేసవి తాపానికి సిబ్బంది గురవ్వకుండా బారక్స్‌లో ఎయిర్ కూలర్స్, నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. టౌన్ డిఎస్పి తిరుపతిరావు, ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెసల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టరన సత్యనారాయణ, ఆర్.ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్‌రావు, ఆర్‌ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణుగూరు ఎక్స్‌ప్రెస్‌రైలు నిలుపుదలను కొనసాగించాలి

*గార్ల, మార్చి4 ప్రభాతవార్త:*



గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల యదావిధిగా పునరుద్దించాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలను పునరుద్దించుటకు కృషి చేయాలని కోరుతూ మంగళవారం అభివృద్ధి పనులలో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత రెండు సంవత్సరాల కాలం నుండి గార్ల రైల్వేస్టేషన్లలో నిలుపుదల చేయడం జరిగిందని, ఈమద్య కాలంలో మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల నిలిపివేయడం జరిగిందని, దీంతో వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, మండల ప్రజలు పట్టణ ప్రాంతాలకు రవాణాకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా మణుగూరు ఎక్స్‌ప్రెస్ నిలుపుదలను నిలివివేతను రద్దుచేసి నిలుపుదలను తిరిగి పునరుద్దించుటకు ప్రభుత్వంతో సంప్రదించి నిలుపుదల పునరుద్దరణకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, సక్రు, ఈశ్వరలింగం, విశ్వ, పానుగంటి రాధాకృష్ణ, తదితరులున్నారు.

## సరిపడ బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

(పరకాల ప్రభాత వార్త )

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో కల్పించే ఉచిత ప్రయాణంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు పరకాల బస్టాండ్ నుంచి హన్మకొండ, అంబాల వైపు వెళ్లే ప్రయాణికులకు సరిపడ బస్సులు అందుబాటులో లేక పోవడంతో గంటల తరబడి వేచి చూసే పరిస్థితి ఏర్పడుతుంది.రద్దీగా ఉన్న ప్రాంతాలకి ప్రయాణికులకు అనుగుణంగా




బస్సులను నడపాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.రద్దీ ఎక్కువగా ఉండటం వలన సరిపడా బస్సులు లేకపోవడంతో చిన్నపిల్లలతో ప్రయాణం చేసేవాళ్లు అదేవిధంగా వృద్ధులు ఉచిత ప్రయాణం అంటేనే బెంబేలెత్తిపోతున్నారు.ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణాలను మహిళలు సద్వినియోగం చేసుకున్నప్పటికీ సిబ్బంది మాత్రం దురుసుగా ప్రవర్తిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తించే సిబ్బందిని గుర్తించి వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల కోరుతున్నారు.ఆర్టీసీ బస్ సర్వీసులు సంఖ్య పెంచాలి !బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ కాలేజీలు, కార్యాలయాలు, ఆసుపత్రులు వరంగల్ నగరంలో పనిచేస్తున్న కార్మికులు బస్సుల కోసం గంటల సమయం వేచి చూసినా..బస్సు కిక్కిరిసి పోవడం తో తమ గమ్యాలు టైం కి హాజరు కాలేక పోతున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు..బస్ ప్రయాణం లో కిక్కిరిసి ప్రయాణికులు ఉండటం కారణంగా సడెన్ బ్రేక్స్ వేసినప్పుడు ఒకరి మీద ఒకళ్ళు పడి ఇంటర్నల్ దెబ్బలు తగిలి ప్రమాదల బారిన పడుతున్నారన్నారు. బస్సులు సమయానికి రాక బస్సు వచ్చినా కనీసం నిల్చొనే స్థలమైనా ఉండక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులు సంఖ్య కి అనుగుణంగా బస్ ల సంఖ్య పెంచాలని ప్రతి ఊరుకి పల్లెవెలుగు బస్ సర్వీస్ లు నడపాలని లేని పక్షం లో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని నిరంజన్ హెచ్చరించారు.

## ప్రభుత్వ శాఖల సమన్వయంతో హింసా రహిత సమాజం సాధ్యం

సీఐ సంతోష్

పరకాల మార్చి 4 (ప్రభాత వార్త )

అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతోనే హింస రహిత సమాజాన్ని స్థాపించవచ్చునని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ అన్నారు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలు,బాలికల పై హింసా నివారణకు మండల ప్రభుత్వం శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజంగం మహిళలకు పురుషులకు అన్ని రంగాలలో సమాన హక్కు కల్పించినప్పటికి మహిళలు అనేక రకాలుగా వివక్షకు గురవుతున్నారు అని అన్నారు. మహిళల,బాలికల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని ముఖ్యంగా లింగ నిర్ధారణ నిషేధం చట్టం, బాల్యవివాహాల నిర్మూలణ చట్టం, వరకట్నం నిషేధం చట్టం, గృహ హింస నుండి మహిళ రక్షణ చట్టం, లైంగిక వేధింపులు నిరోధక చట్టం, పోక్సో మొదలగు చట్టాలపై అవగాహణ కల్పించారు. సమస్యలు ఎదురుకుంటున్న మహిళలు 100 టోల్ ఫ్రీ, షీ టీమ్స్ సంప్రదించాలని అన్నారు. మహిళలు ధైర్యం తో వారి సమస్యలను ప్రభుత్వం, స్వచ్చంద సంస్థల సహకారంతో పరిష్కరించుకోవాలని అన్నారు. తల్లి తండ్రులు పిల్లల యోగ క్షేమలపై తప్పని సరిగా దృష్టి సరించాలి ముఖ్యంగా చెడు వ్యాసణాల, మొబైల్ వాడకం పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. ఆడపిల్ల పట్ల ఎలా ప్రవర్తిచాలి అని తల్లితండ్రులు నేర్పించాలి అన్నారు, పాఠశాల స్థాయి లో సర్వోదయ సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీస్ ఏర్పాటు చేసి చైల్డ్ రైట్స్, చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్స్ తెలియ చేయడం అభినందనీయం అన్నారు. సర్వోదయ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి లో మహిళలు, బాలికల పై జరుగుతున్న హింసలు, వివక్ష లను పర్యవేక్షణకు మహిళ సహాయత కమిటీస్ సర్వోదయ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సమస్యల్లో ఉన్న మహిళలు కమిటీస్ ద్వారా గ్రామ స్థాయిలో వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ చైతన్య, సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ గణపతి,స్కూల్ అసిస్టెంట్ డిప్యూటీ పి ఎం ఓ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంపత్, రాజ్య లక్ష్మి, సర్వో దయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, మహిళ సంఘం లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయానికి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం**

**ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్**

పరకాల మార్చి 4 (ప్రభాత వార్త )

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 8:45 నిమిషాలకు పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని నిమిషం ఆలస్యమైన పరీక్షలు రాసేందుకు అనుమతించబడదని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోనులు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పరీక్షా కేంద్రాలకు రావద్దని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్ వి జూనియర్ కళాశాలలో 311 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పరీక్షలకు వచ్చే సమయంలో విద్యార్థులకు అల్పాహారం తినిపించి పరీక్షలకు పంపించాలని కోరారు.

## యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులు.

శాయంపేట, మార్చి 4,ప్రభాతవార్త:

శాయంపేట మండల కేంద్రంలో యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను చేపట్టి 30 రోజులలో పూర్తి చేస్తామని హౌసింగ్ డిఇ సిద్ధార్థ్ నాయక్,ఏఈ నరేందర్ రాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టేందుకు మండల కేంద్రంలో ముందస్తుగా ఇందిరమ్మ మోడల్ హౌస్ డెమో నిర్మాణ పనులను చేపట్టాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం పక్కన సోమవారం ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభించారు.మండలంలోని అర్హులైన నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 5 లక్షలు అందిస్తుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు విడతలవారీగా బిల్లులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. (బిఎల్ )ఒక లక్ష,(ఆర్ ఎల్ ) లక్ష ,( ఆర్ సి సి) ఒక లక్ష, ఫైనల్ బిల్లు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తారని వెల్లడించారు.శరవేగంతో మోడల్ హౌస్ పను లప్రారంభం తో మండలంలోని నిరుపేదల కుటుంబాల సొంత ఇంటి కల నెరవేరుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి ఏకే తండా బొడ్రాయి దుర్గ మహోత్సవాల్లో పాల్గొన్నారు

రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 4.

మహోత్సవంలో పాల్గొన్నారు గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ గారి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం ఏకే తండా గ్రామంలో జరుగుతున్న, ఆంజనేయ, దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు.. స్థానికులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారికి శాస్రోప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న నియోజకవర్గ నాయకులు తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి గారు ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల, గ్రామ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హాల్ టికెట్స్ ఇవ్వకుండా.. ..

**ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తే ఊరుకునేది లేదు..? ..**

**బిఎస్యు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్.**

శాయంపేట, మార్చి 4, ప్రభాతవార్త:

నేడు జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా, ఫీజులు కట్టాలని వేధింపులకు గురిచేస్తే ఊరుకునేది లేదని బహుజన స్టూడెంట్ యూనియన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలను చాలి చాలని జీవితాలతో తల్లిదండ్రులు చదివిస్తున్నారని, ఈ సమయంలో పరీక్షలను దృష్టిలో పెట్టుకొని హాల్ టికెట్స్ ఆపి, తల్లిదండ్రుల నుండి అదనంగా డబ్బులు దండుకోవాలని చూస్తే, ఊరుకునేది లేదని ఆ కాలేజీలపై ఖబిఎస్యుఖ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. ప్రైవేటు కళాశా లయాజమాన్యులు విద్యార్థులను ఇబ్బందులు పెడితే ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## టెక్నో స్టాల్స్ ను సందర్శించిన మంత్రులు మేయర్

**12వ 3R రీజనల్ అండ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం ఇన్ ఏషియా అండ్ ద పసిఫిక్ జాతీయ సదస్సులో పాల్గొన్న వరంగల్ మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఎఫైర్స్ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్



ఇంటర్నేషనల్ సెంటర్ జైపూర్ లో నిర్వహిస్తున్న 12వ రీజనల్ 3ళి అండ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం ఇన్ ఏషియా అండ్ ద పసిఫిక్ జాతీయ సదస్సులో భాగంగా ఏర్పాటుచేసిన టెక్నో స్టాల్స్ ను మంగళవారం రోజున కేంద్ర అటవీ, పర్యావరణ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సెక్రటరీ శ్రీనివాస్ లతోపాటు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గుండు సుధారాణి సందర్శించి వాటి నిర్వహణ ప్రాముఖ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**టిపిఎస్ ల వారిగా ఇప్పటివరకూ పూర్తి చేసిన దరఖాస్తుల పై సమీక్ష**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై మంగళవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పై సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడుతూ ఇప్పటివరకు వార్డు ఆఫీసర్లు ప్రతిరోజు 30 దరఖాస్తులను పరిశీలించారని, ఇలా కొనసాగితే నిర్దిష్ట సమయంలో లక్ష్యాన్ని చేరుకోలేమని, ఇకనుండి వార్డు ఆఫీసర్ ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు చేపట్టి అందుకు అనుగుణంగా టి పి ఎస్ లకు ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు జి,రవీందర్ ,ప్రసన్న రాణి, ఏసీపీలు ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి యేర్షద్ పాల్గొన్నారు.



## బిజెపి సంబరాలు

*భీమదేవరపల్లి మార్చి 4 (ప్రభాతవార్త):*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో ఎమ్మెల్సీ గెలుపుపై బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. మంగళవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీరామోజుశ్రీనివాస్ ఆధ్వర్యంలో టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందడంతో



బిజెపి కార్యకర్తలు బాణాసంచి పేల్చి స్వీట్ పంపకాలు జరిపి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్యమాజీ బండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ అమీర్ కవిత దొంగల వేణు బొజ్జ పూరి పృథ్వీరాజ్ గుండెల్లి సదానందం మేకల రాజు కంకల సదానందం లక్కిరెడ్డి మల్లారెడ్డి పెద్ద రాజేందర్ ప్రదీప్ రెడ్డి సొప్పరి నవీన్ తదితరు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ రోజు నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో163 బి. ఎన్. ఎస్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.



ప్రభుత్వానిబంధనలు అనుసరించి రేపటి పరీక్షల సమయంలో గుంపులు ఉండడం,ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని. ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## నేర నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పరిశీలించారు. గత 28వ తేదిన మొయినాబాద్‌లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్ధమయినాయి. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గోల్డెన్ రిట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు, వీటికి రానా,జానీ,దయానా,మాక్స్, క్రైరో గా నామకరణం చేయడం జరిగింది.నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్థాలను పసిగట్టడంలో విజయం సాధించాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గుర్తు చేసారు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పాటు చేయాల్సిందిగా సిపి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పాటు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్,వెంకన్న,సురేష్,దిలీప్‌లు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళ శక్తి యూనిట్లను వేగవంతం గా ఏర్పాటు చేయండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

**ఇందిర మహిళా శక్తి యూనిట్ ల ఏర్పాటు పురోగతి పై సమీక్ష.**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఇందిరా మహిళ శక్తి యూనిట్లను వేగవంతం గా ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కమ్యూనిటీ ఆర్గనైజర్లను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ల తో ఇందిరా మహిళ శక్తి యూనిట్ల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్



మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి గ్రూప్ యూనిట్ లు వ్యక్తిగత యూనిట్ ల ఏర్పాటు కు సంబంధించి ప్రతి సి ఓ 7 గ్రూప్ యూనిట్ లను 20 వ్యక్తిగత యూనిట్ లను ఏర్పాటు చేయడం తో పాటు గ్రూప్ యూనిట్ ల ఏర్పాటు కు రూ.20 లక్షల రుణం వ్యక్తిగత యూనిట్ లకు రూ. 5 7 లక్షల వరకు రుణం అందజేసేలా సి ఓ లు చొరవ చూపాలని తదుపరి సమావేశం నిర్వహించే లోపు సి ఓ లు వారికి సూచించిన లక్ష్యాలను చేరుకోవాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సిటీ జన్ ఫీడ్ బ్యాక్ అంశం లో ఎస్ హెచ్ జి లను భాగస్వాములను చేసి పెద్ద మొత్తం లో పాల్గొని అభిప్రాయాలను నమోదు చేసేలా చూడాలని కమిషనర్ సి ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ టి ఎం సి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు సకినాల రమేష్ శ్రీలత రజిత పాల్గొన్నారు.

## వట్టెవాగుకు ఎస్ఆర్ఎస్‌పి నీటిని విడుదల చేయాలి

*కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వట్టెవాగుకు ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని బిఆర్ఎస్, ఎంసిపిఐయు పార్టీల నాయకులు డిమాండ్ చేసారు. ఈ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వాగు పరీవాహక ప్రాంత పంట పొలాలను పరిశీలించారు. వాగులో నీరు లేని కారణంగా ఆ నీటిపై



ఆధారపడి సాగు చేసుకుంటున్న రైతులు తమ పంటలు ఎండిపోయి బాధపడుతున్నారని ఆయా పార్టీల నాయకులు అన్నారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకే పంటపొలాల సందర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, బిఆర్ఎస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు మంచాల యాకరాజ్యంతో పాటు తాజామాజీ సర్పంచ్ ఎల్లబోయిన సారయ్య, సంకు శ్రీనివాస్‌రెడ్డి, అంకిరెడ్డి యాకయ్య, గంట చిన్నవీరయ్య, బొల్లోజు రామ్మోహనచారి, రైతులు భద్రయ్య, వీరస్వామి, ఐలయ్య, వెంకన్న, వీరయ్య, సుమలత, మహేందర్ పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికలకు ప్యాడ్లు పంపిణి

*గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకులంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరు కానున్న బాలికలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ పరీక్షా ప్యాడ్స్‌తో పాటు పెన్నులు పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం ఆ గురుకులం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 68 మంది కళాశాల విద్యార్థులకు వీటిని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీనివాస్‌తో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెమ్యునరేషన్ చెల్లింపుకోసం నిరసన

*కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రెమ్యునరేషన్ చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై టిపిటిఎఫ్ కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుండు సురేందర్ మాట్లాడుతూ రెమ్యునరేషన్ చెల్లింపుకు నిధులు మంజూరైనప్పటికీ చెల్లింపులో జాప్యం ఎందుకు జరుగుతున్నదని ప్రశ్నించారు. ఈ విషయంలో కొనసాగుతున్న అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. సర్వే నిర్వహణలో ఎన్యుమరేటర్లను ఎంతో ఒత్తిడికి గురిచేసి చెల్లింపుల్లో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహరాజు, నరసయ్య, ప్రణయ్‌కుమార్, రమాదేవి, భాస్కర్, నాగరాజు, నరసింహస్వామి పాల్గొన్నారు.

## సమానత్వంతోనే సమాజ పురోగతి

### -జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 (ప్రభాతవార్త) :*

ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితోపాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికలు విద్యా, ఉద్యోగ, ఇతర రంగాలలో సమాన అవకాశాలను సాధించాలన్నారు. స్త్రీ,పురుష సమానత్వం సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన కేయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ భిన్న రంగాలలో మహిళలు రాణిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి.. మాట్లాడుతూ సమాజంలోని మహిళలను గౌరవించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ సమాజంలో బాలబాలికలకు సమాన గౌరవం ఉండాలన్నారు. కేయు ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి మాట్లాడుతూ విభిన్న రంగాల్లో మహిళలు సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులను మహిళా అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## కేయూ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

2024 నవంబర్ - డిసెంబర్ నెలలో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పలితాలను



విడుదల చేసినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి విడుదల చేసినట్టు అయన తెలిపారు. మొదటి సెమిస్టర్‌లో 21శాతం, మూడవ సెమిస్టర్‌లో 28శాతం, ఐదవ సెమిస్టర్‌లో 40శాతం ఉత్తీర్ణత అయినట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌లో చూడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ వెంకటయ్యతో పాటు పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య ఎస్.జ్యోతి, సహాయ రిజిస్ట్రార్ రామా వెంకటేశ్వర్లు, క్యాంపు ఆఫీసర్ ఎన్. సమ్మయ్య పాల్గొన్నారు. నేటి నుంచి 15రోజులలో రీ వాల్యువేషన్ కు దరఖాస్తు లు నమోదు చేసుకోవచ్చునని ఆచార్య రాజేందర్ తెలిపారు.

## తెలంగాణకు విలువలతో కూడిన విధాన చట్రం కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

భవిష్యత్ తెలంగాణా కు విలువలతో కూడిన విధాన చట్రం కావాలి" అని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ కే శ్రీనివాస్ అన్నారు, విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆచార్య బి. జనార్ధన్‌రావు




23వ వార్షిక స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ప్రధానవక్తగా విచేసి అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు,విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప తాత్విక సిద్ధాంతకర్త ఆచార్య బి.జనార్ధన్‌రావు అని, అయన సమగ్ర అబివృద్ధి తో కూడుకొని ఉహించిన తెలంగాణా రూపకల్పన చేశారన్నారు. అయన ఉహుకు అనుగుణంగా జరుగలేదు అన్నారు, తెలంగాణా రాష్ట్ర డైనమిక్స్ మారుతున్నయి అన్నారు, మూడవ వర్గం ఏమర్జ్ అవుతుంది అన్నారు. విద్య, వైద్యం నిర్లక్ష్యం కాబడ్డాయన్నారు. పాలకులలో జవాబుదారి తనం పెరగాలి. 10 సంవత్సరాలలో నైతికత లేకుండా పోయింది అన్నారు. భవిష్యత్ తెలంగాణా కోసం తెలంగాణా ఉద్యమ సమాజం పునర్ ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో బియ్యాల జనార్ధన రావు మెమోరియల్ ఫౌండేషన్ బాధ్యులు ఆచార్య ఈ.రేవతి, అకాడ్మ్య కే.మురళి మనోహర్, ఆచార్య నరేంద్ర బాబు తో పాటు బుచ్చిబాబు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్ కెరీర్ కౌన్సిలింగ్ నూతన సంచాలకులుగా డాక్టర్ చిర్ర రాజు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్ మెంట్ కెరీర్ కౌన్సలింగ్ సెల్ నూతన సంచాలకులుగా తెలుగు విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ చిర్రా రాజును నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు, డాక్టర్ రాజు ఒక సంవత్సర కాలంపాటు ఈ పదవిలో కొనసాగుతారు. డాక్టర్ చిర్రా రాజును ఆచార్య బి.సురేష్ లాల్ పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందిచారు.



## ప్రశాంతంగా కేయూ అకుట్ ఎన్నికలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ సంఘం (అకుట్) ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్టు రిటర్నింగ్ ఆఫీసర్, సహాయ రిజిస్ట్రార్ డా.ప్రణయ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలో



మొత్తం రెండు కేంద్రాలలో ఎన్నికలు జరిగినట్టు, విశ్వవిద్యాలయం ఓటింగ్ కేంద్రం పరిపాలన భవనంలో, కొత్తగూడెం కేంద్రం లో జరిగినట్టు, మొత్తం 77మంది టీచర్‌లు ఉండగా 75మంది తమఓటు హక్కును వినియోగించుకునట్టు, ఇద్దరు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదని తెలిపారు. 5వ తేదిన మధ్యాహ్నం 2.00 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని ప్రణయకుమార్ తెలిపారు. ప్రెసిడెంట్‌గా ఆచార్య ఆర్. మల్లికార్జునరెడ్డి, ఆచార్య బి.వెంకట్రామరెడ్డి పోటీలో ఉన్నట్టు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఎల్‌పి. రాజ్‌కుమార్, డాక్టర్ పి. శ్రీనివాస్ బరిలో ఉనట్టు తెలిపారు, వైస్ ప్రెసిడెంట్ ఆచార్య టి. సవిత జ్యోత్స్న, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ వి. రాము, కోశాధికారి గా డాక్టర్ డి. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్టు తెలిపారు.

## ఈనెల 9న కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థుల సహకారం, సొంత నిధులతో డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం విద్యార్థుల



స్కాలర్ల ఉపయోగార్థం కాన్ఫరెన్స్ హాల్‌ను తయారు చేసి అందుబాటులో ఉంచామని అన్నారు. కాన్ఫరెన్స్ హాల్ ను కేయూ ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార వి రామచంద్రంలు మార్చి 9న ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ పాఠ్యప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణ డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ నాగరాజు స్కాలర్స్ ప్రశాంత్, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పర్వతగిరి, మార్చి 4, ప్రభాతవార్త

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని మండల విద్యాశాఖాధికారి లింగారెడ్డి అన్నారు. మండంలోని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల యందు లీగల్ సెల్ ఆధ్వర్యంలో పిల్లలకు చట్టాలపైన అవగాహన కల్పించారు. స్టూడెంట్ లీగల్ లిటరసీ క్లబ్ ఏర్పాటు చేసిన ఈ క్లబ్‌లో 8, 9, 10వ తరగతి నుండి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిల చొప్పున మొత్తం 30మంది విద్యార్థులు సభ్యులుగా ఉంటారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థి దశలో చట్టల మీద అవగాహన కలిగి ఉండడం వల్ల తన కుటుంబాన్ని రక్షించుకోలగుతూమని అన్నారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ వాలంటిర్ బి. విజయ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఆపదలు లీగల్ సమస్యలు ఏర్పడినప్పుడు నా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్, బాబు, పాఠశాల మెంబర్ పి.అనిల్‌కుమార్, ఎస్.వెంకన్న, పారా లీగల్ సెల్ వాలంటీర్ బి.విజయ, జయరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

పర్వతగిరి, మార్చి 4, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, టౌన్ అధ్యక్షులు రాంచందర్, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు సునీల్‌రావు, దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణచందర్, బందెల వెంకన్న, బొట్ల వీరస్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఎస్సీ నాయకులు నరుకుడు రవీందర్, రాఘవులు, రతన్‌రావు, యూత్ అధ్యక్షుడు వినయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్, కొమ్ము రమేష్, వంగ సాయి, ఎండి. సుల్తాన్, మాజీ జడ్పి కోఆప్షన్ ఎండి. సర్వర్, మాధవరావు, సొసైటి డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, చాంప్లానాయక్, అధ్యక్షులు, వివిధ హోదాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సిబ్బందితో సమీక్షా సమావేశం

పర్వతగిరి, మార్చి 4, ప్రభాతవార్త

మండల కేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం 60మంది కూలీలతో పనులు మొదలు పెట్టాలని 80 రోజులై పైబడి పని చేసిన కుటుంబాలకు పని కల్పించి వారికి 100 రోజులు పూర్తి చేయించాలని, 7 రిజిస్టర్లు, జాబ్ కార్డులు అప్‌డేట్ చేయాలని, నర్సరీలలో అన్ని బ్యాగ్స్‌లలో నారు లేదా విత్తనాలు ఉండాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరు విధుల పట్ల



అప్రమత్తంగా ఉండాలని, ఏ గ్రామంలో అయినా లేబర్ రిపోర్టు తక్కువ ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఉన్న ప్లానిటేషన్ అన్నింటికి వాచర్‌లు ఉండాలని, బతికి ఉన్న మొక్కలు మెయింటెనెన్స్ ఇవ్వాలని, జులై నెలలో మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడివో మాలోతు శంకర్‌నాయక్, ఏపీవో సుశీల్‌కుమార్, ఈసీ రాజు, క్లస్టర్ టెక్నికల్ అసిసెటంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, యాకుబ్‌నాయక్, అశోక్, టెక్నికల్ అసిస్టెంట్లు అన్వేష్, స్రవంతి, గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలి

### చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రంచైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు.

గణపురం మార్చి 04 ప్రభాత వార్త

బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం అన్నారు. మంగళవారం గణపురం మోడల్ పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం హాజరై, మాట్లాడుతూ విద్యకు దూరమై, బాల కార్మికులుగా ఉన్న, బాల్యవివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఉంటే 1098 /112 నంబర్ ను సంప్రదించాలని 24 గంటలు జిల్లా కేంద్రంలో పనిచేస్తుందని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కళావతి , ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు

నర్మెట, మార్చి4 ప్రభాతవార్త :
ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, బ్లాక్ మార్కెట్ చేసినా



చర్యలు తప్పవని ఏడీఏ బీనా హెచ్చరించారు. నర్మెట మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె రికార్డులను నిల్వలను పరిశీలించారు. షాపులలో నిల్వలు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే విక్రయాలు చేయాలని, షాపు యజమానులు అధిక ధరలకు విక్రయిస్తే రైతులు ఏవోకు ఏఈఓలకు ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు.

## ఎంపి ఈటల రాజేందర్‌కు ఆహ్వానం

బచ్చన్నపేట, మార్చి4 ప్రభాతవార్త :
బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు



బెజడి బీరప్ప స్వగృహంలో జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి, దేవి రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి తమ్మడపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవాలకు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్‌ను గ్రామ పెద్దలతో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు బెజడి బీరప్ప ఆహ్వానించినట్లు తెలిపారు.

## విధులపట్ల నిర్లక్ష్యం తగదు

### - జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్

నర్మెట టౌన్, మార్చి 4 ప్రభాతవార్త :
విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ అన్నారు. ఆషాడే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యాన్ని మంగళవారం సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. వైద్య సిబ్బందిని బాధ్యత విధులు నిర్వర్తించి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశాలు పేదవారికి పూర్తిస్థాయిలో వైద్యం అందే విధంగా చూడాలన్నారు. ఈసందర్భంగా పల్లె దావఖాన సామాగ్రిని అందజేశారు. టీబీ శాంపిల్స్ కుష్ఠి వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యాధికారులకు తెలియజేయాలని తెలిపారు. వేసవి ప్రారంభమైనందున తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి భాస్కర్ మండల వైద్యాధికారులు సిహెచ్ ఉదయ్‌కిరణ్, డాక్టర్ ప్రసన్న కృష్ణ, సూపర్వైజర్లు పద్మావతి, నల్లగంతుల శ్రీనివాస్, భాగ్య ఏఎన్ఎంలు ఆశాలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

పాలకుర్తి, మార్చి 4 ప్రభాతవార్త :
విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అలాగే, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపకేంద్రం



నిర్వహణ తీరును, ఫ్యూజ్ కనెక్షన్, విద్యుత్ డిమాండ్ తదితరాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లాగ్‌బుక్ ను తనిఖీచేసి, రికార్డుల్లో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, అలాగే ఆన్లైన్‌లో కూడా పొందుపరచాలన్నారు. అదేవిధంగా విద్యుత్ ప్రజావాణి గురించి ఆరా తీశారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ట్రిప్ అయితే వెంటనే స్పందించాలని, వేసవి కాలంలో ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ కొరత రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ క్రమంలో విద్యుత్ అధికారులు వివరిస్తూ.. నియోజకవర్గ పరిధిలో 10సబ్ స్టేషన్ లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ రాకేష్, ఆపరేటర్ నయీం, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీగా కొమురయ్య గెలుపు పట్ల సంబరాలు..

### బిజెపి మండల అధ్యక్షులు కందిరాజు రెడ్డి..

మానకొండూర్,ప్రభాతవార్త :
ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు పట్ల మంగళవారం మానకొండూరు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ, నిర్వహించి సంబరాలు చేపట్టారు. ముందుగా కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేపట్టి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కందిరాజిరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కొమురయ్యను టీచర్స్ గెలిపించి చరిత్రను సృష్టించారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కర చారి,జిల్లా నాయకులు అంబటి తిరుపతి రాజు, మాచర్ల కోటేశ్వర్, మియాపురం లక్ష్మణ చారి, మొగిలి శ్రీనివాస్, మండల నాయకులు ఎదులాపురం అశ్విన్, మీసా రమణయ్య, భాషా బోయిన ప్రదీప్ యాదవ్,సతీష్, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలం లో బీజేపీ సంబరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త
భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయోత్సవ సంబరాలను భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్కా కొమురయ్య గెలుపు కోసం కృషి చేసినటువంటి చిగురుమామిడి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పచ్చాస్ ప్రభారీలకు, బూత్ ఇన్చార్జిలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఓట్లేసి గెలిపించినటువంటి చిగురుమామిడి మండల ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. 5777 అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం అనేది ఓ చారిత్రాత్మక విజయంగా అభివర్ణిస్తూ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని, బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలపరిచినటువంటి తెలంగాణ ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియడం జరిగింది.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్

### బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్

### టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది

### టీచర్ ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ

### బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గెలుస్తున్నాం

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,ప్రభాతవార్త:
ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందన్నారు. ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారు. శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న మహానీయుడు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయి కారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూర్ఖుడు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఎంతో ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వం దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని అన్నారు. వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



## అటవీ శాఖ కార్యాలయంలో హస్తకలలపై శిక్షణ కార్యక్రమం

*ములుగు, మార్చి 4, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఎస్ టి సిరి వాలంటరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లోని మేదరి కులస్టులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేతి వృత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్నమెంటల్ (బాంభో) సామాగ్రి ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం లభించే విధంగా వస్తువులు తయారు చేయడం పై మధ్యప్రదేశ్ కి చెందిన ఇద్దరు ట్రయినలర్లు ద్వారా 30 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ పాల్గొని చేతివృత్తుల ద్వారా చేసే వస్తువులకు సమాజంలో విపరీతమైన ఆదరణ పెరిగిందని దీనిని మేదరకులస్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు. దీనికోసం ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం జరుగుతుందని, దీంతో చేతి వృత్తుల వారికి సమాజంలో గౌరవ మర్యాదలతో పాటు ఆదాయ వనరులు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వడంతో పాటు ఇక్కడ తయారు చేసిన వస్తువులను స్టాళ్ళ రూపంలో మార్కెట్లో అమ్మడం కోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్ఆర్ఓ డోలి శంకర్, ఎఫ్బిఓ శ్యామ్ సుందర్, శివ కృష్ణ తో పాటు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*





అదుపుతప్పి ఆటో బోల్తా పడి పలువురికి స్వల్ప గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం. కొత్తగూడెం జిల్లా రామారం గ్రామం నుండి మేడారం జాతరకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో మండలంలోని పసర మెద్దులగూడెం గ్రామం నుంచి మెద్దుల గుడేం గ్రామానికి మూడు కిలోమీటర్ల పరిధిలో మూల మలుపు తిరుగుతుండగా కొడిశాల, లింగాల రోడ్డులో ఎదురుగా అత్యధిక వేగంతో వస్తున్న ద్విచక్ర వాహనదారుడుని, తప్పించబోయి ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న పలువురు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద జరిగిన సమయంలో రహదారి వెంట వచ్చేవారు చూసి, గుంతలో ఆటో బోల్తాపడిన సంఘటనలో స్థలంలో ఆటోలో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు తెలిపారు. ఏది ఏమైనా మండలంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. స్థానికులు చరణా వానిలో పసర పోలీస్ స్టేషన్ కి సమాచారం పంపించగా, పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, 108 సహాయంతో క్షతగాత్రులను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

*నాంపల్లి,4మార్చి,ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ఇంటర్ పరీక్షలు జరుగనుండగా,ే మండల కేంద్రంలో ప్రథమ సంవత్సం47, ద్వితీయ సంవత్సరం 378మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కేంద్రం చీఫ్ సూపరిండెంట్ రజనీకాంత్ మంగళవారం తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8:30 పరీక్ష కేంద్రంకు చేరుకోవాలని 9 గంటలనుండి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని సెంటర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## అడ్డు అదుపులేని ఎరువుల దందా

పట్టింపులేనట్లుగా వ్యవ సాయ అధికారులు,
అధిక ధరలకు ఎరువుల విక్రియాలు, తక్కవగా రిసిప్టువ్వడం,
ఎక్కువ డబ్బులు తీసుకోవడం,
లబో దిబోమని రైతులు మెత్తుకునె
కాటాపురం క్లష్టర్ లో యదేచ్ఛ గ పర్టీలైజర్ షాపుల్లో దోపిడి.
రెవిన్యూ అదికకరులు ఏం చేస్తున్నట్లు?
వారిపై చర్యలు తీసుకోవాలి
తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుల దుగ్గి
చిరంజీవి డిమాండ్.






**తాడ్వాయి ప్రభాతవార్త (03మార్చి)** ఎరువుల అమ్మకాల్లో అడ్డు,అదుపులేకుండాపోయింది. అదికధరలకు విక్రయిస్తున్నారనె ఆరోపనలు వస్తు న్నాయి. మండలంలోని కాటాపురం, బీరెల్లి,రంగాపురం గ్రామాల్లోని పర్టి లైజర్ షాపుల్లో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తు, రైతులను దోపిడి చేస్తున్నారు. ఇదేమిటి? ఇంత అధికంగా అమ్ముతున్నారని అడిగితె ఎరూవులు ఎక్కడా దొరకడం లేదని ఎరువులు లేవంటున్నారని రైతులు అంటున్నారు. ఈవ్యవహారం బహిర్గతంగానే జరుగుతుంది. రెవిన్యూ అధికారులు దృష్టిపెట్టి షాపులను తనిఖీచేసిన దాఖలాలు లేవంటున్నారు. వ్యవసాయ అధికారులు స్తానికం గా ఉఅడటంలేదు. ఆపీసువద్దకు రైతూలు వెల్లితె ఎప్పుడు మూసి ఉంటుంది. అటువంటప్పుడు ఆ అధికారి ఉండెందుకని రైతులు ప్రశ్నిస్తు న్నారు. రైతులకు ఖరీఫ్ సాగులొ అవగాహన కల్పించ వలసి ఉండగా గ్రామాలకె వెల్ల లేదు. కనీసం రభీసీజన్ లొ అయినా వెల్లుతారను కుంటె ఇప్పుడు కూడ అదేవిధంగా ఆపీసు తీయరు. గ్రామాలకు రారు ఇలాంటి అధికారి పర్టిలైజర్ షాపులను ఏమితనిఖీ చేస్తారని రైతులు అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయాలు ఉండగా ఫర్టిలైజర్ షాప్ యజమానులు నిబంధనలు తొక్కలో తొక్కి అదే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, వ్యవసాయ శాఖ కళ్ళు మూసుకొని ప్రవర్తిస్తుందని, వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటాపూర్ ఫర్టిలైజర్ షాపులో ఒక బస్తా యూరియా రూ.266 అమ్మాల్సి ఉండగా, పైన రూ. నుండి రూ 35 రూపాయల వరకు రైతుల వద్ద నుంచి అధిక వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు చాలా తెలివిగా బిల్లు రూ. 266 రాసిస్తూ, డబ్బులు మాత్రం 300 రూపాయలు తీసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అధిక ధరలకు ఎరువులు అమ్మిన దుకాణ దారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రైతుల ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.

## కరాటే ఛాంపియన్షిప్ లో చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థినిలు తొమ్మిది మంది సౌకతాన్ కరాటే రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్లో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ మరియు బ్రాంచ్ మెడల్ ని సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిరోజు పాఠశాలలో నేర్చుకుంటున్న కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ద్వారా కరాటే మాస్టర్ మొగిలి ఆధ్వర్యంలో అత్యుత్తమంగా తర్ఫీదు పొంది మేడారం కళ్యాణ మండపంలో జరిగిన స్టేట్ లెవెల్ శోకతాన్ కరాట చాంపియన్షిప్ 2025. లో పాల్గొని నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ , ముగ్గురికి సిల్వర్ మెడల్స్, ఇద్దరికీ బ్రోజన్ మెడల్స్ సాధిం చారు. నిత్యజీవితంలో అమ్మాయిల పట్ల జరుగుతున్నటువంటి ఎన్నో రకాల అభ్యంతర కరమైనటువంటి విషయాలను స్వతహాగా ఎదుర్కోవ డానికి కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ విద్యలు చాలా ఉపయోగపడతాయి వీటిని అందరూ తప్పకుండా నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు వాడాలి అని పిల్లలను మెచ్చు కుంటూ కళాశాల ప్రిన్సిపల్ కుమార్ పిల్లలను అభి నందించారు మరియు మహిళా ఉపాధ్యాయులు ఇతరు ఉపాధ్యాయులు అందరూ కూడా వీళ్ళ ప్రతిభను మెచ్చుకోవడం జరిగింది. మిగతా విద్యార్థులు అందరూ కూడా ఈ విధంగా ధైర్యంగా ఉండాలి అవసరమైన టువంటి సెల్ఫ్ డిఫెన్స్ మెకానిజమ్స్ అన్ని నేర్చుకోవాలి అని పిలిచారు. బహుమతులు సాధించిన విద్యార్థులు గోల్డ్ మెడల్:బి. శ్రీ వల్లిక, యు సహస్ర, పి. సహన్య, బి.లక్ష్మీ ప్రసన్న, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థు లు, పి వర్షిని శ్రావ్య, జి మనీష్, పి సంజన, బ్రాంజ్ మెడల్ పి. శ్రీలక్ష్మి, కె. అవంతిక, పాఠశాలకు సంబంధించిన మహిళ ఉపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులను అభినందించారు.

## ముమ్మరంగా సాగుతున్న డ్రైనేజి పనులు

*తాడ్వాయి ప్రభాతవార్త (03 మార్చి)*



మండలకేంద్రమైన తాడ్వాయిలో డ్రైనేజి పనులు ముమ్మరంగా చేస్తున్నారు. మండల కేంద్రంలో రోడ్డువెంబడి ఉన్నటువంటి ప్రజలు, దుకాణాల యజమానులు ఇబ్బందులు పడకుండా ఈకాలువ దోహద పడుతుంది. గతంలొ డ్రైనేజి లేకపోవడంతొ డ్రైనేజీ అంతామురికి నీళ్లు డ్రైనేజి ఇండ్లలోకి పోయెది. కాలువనీర్మాణం అవుతుంది ఇంకొక 15 రజులలో కాలువపనులు పూర్తవుతాయి. వర్షాకాలం రాకముందె డ్రైనేజి వినియేగం లోకివస్తుంది. స్తానికులకు ఇబ్బందులు ఉండవు. రోడ్డుకు ఇరువైపుల పనులు పెట్టిన కాంట్రాక్టర్ పనులను వేగంగా చేస్తున్నారు. రోడ్డు ఇవతల 50 ఇండ్లు, రోడ్డవతల ముప్పై ఇండ్లకు ఈడ్నైనేజి బాధలు తప్పుతాయి. ఏమండల కేంద్రంలొ ఈవిధంగా డ్నైనేజి నిర్మాణం లేదు. దీన్ని బట్టిసూస్తె తాడ్వాయిలొ డ్రైనేజి ఇబ్బంది లేకుండా ఏ అధికారి పాటు పడలేదు. ఒకే ఒకరు గట్టిపట్టుదలతొ పనులు చేపిస్తున్నట్లు తెలసింది. దీంతొపాటుగా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులు కూడ పూర్తయితె, తాడ్వాయి లొ ప్రయణికులు పట్టణాల నుంచి తాడ్వాయిలొ బస్సులు దిగితె హైమస్ లైట్లవెలుతురులొ ఇండ్లకు వెల్లేది. అధికారులు కొంచెంశ్రద్ధపెడిట్టి, కాంట్రాక్టర్ నుపురమాయించితె ఆమిగిలిన పనులుకూడ పూర్తయేటివని అంటున్నారు.

## అడవిలొ,,,ప్రయణికుల రోధన

ఆర్టీసిబస్సను డికొట్టిన ఇసుకలారీ,
ఇసుకలారీని ఆపిన ప్రయణికులు,
బస్సులొ ఆరుగురు ప్రయణికులకు గాయలు,
అంబులెన్స్‌లొ ములుగు అసుపత్రికి తరలింపు,



**తాడ్వాయి ప్రభాతవార్త (04మార్చి)** అడవిలొ ప్రయణికుల రోదనలు మిన్నంటాయి. తాడ్వాయిసమీపంలొ కొండపర్తి వద్ద వెనుకవైపున ఇసుకతొ హన్మకొండకు వెల్తున్న ఇసుకలారీ వేగంగా వెల్తు బస్సును డికొట్టింది. బస్సు లోని ప్రయణికులు పెద్దశబ్దం వెనుకవైపు నుంచిరావడంతొ కేకలు వేశారు. బస్సలోనివారంతా ఆరవసాగారు. బస్సను డ్రైవర్ ఆపివేశాడు. ప్రయణికులు దిగిచూడగా వెనుక ఇసుక లారీడికొట్టి ఉంది. బస్సులొ వెనుకసీటులొ కూర్చున్న వారిలొ ఆరుగురికి గాయాలు అయినట్లు తెలిపారు. లారీని ప్రయణికులు నిలిపివేశారు. క్షేతగాత్రులను అంబులేన్స్ లొ ములుగు ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం పంపించారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. అడవిలొ ప్రయణికులు భయబ్రాంతులై రోదించసాగారు. కొండపర్తి అడవిలొ జరిగిన ఈదుర్ఘటన ప్రాణాయం నుంచిభయట పడ్డారు బస్సులోని ప్రయణికులు. కండాక్టర్, డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నారు. తాడ్వాయి, పస్రామద్యలొ జరిగిన డికొన్న సంఘటనలొ ఇదిరెండావసారని ప్రయణికులు ఆరోపిస్తున్నారు కలెక్టర్, ప్రభుత్వం గాని ఇసుకలారీపై చర్యలు చేపట్టిన దాఖలాలు లేవంటున్నారు. ఇప్పటికైన జిల్లాపోలీసులు మందడుగు వేసి తక్షనచర్యలు తీసుకోవాలని ప్రయణికులుకోరుతున్నారు.